ఆంధ్ర యువజన ఫెడరేషన్ పక్ష పత్రిక

సంపుటి 2 | 1948 జూన్ 20 | సంచిక 8

నూతనశకం ప్రారంభించండి

నూతన సంవత్సరంలో ప్రవేశించుతున్న విద్యార్థులను విద్యార్థి ఫెడరేషన్ అభినందించుతోంది. విద్యాసంస్థలలోని అభివృద్ధి నిరోధకశక్తులగు, యూనివర్సిటీ, గుంటూరు ప్రిన్సిపాల్సుకు వ్యతిరేకంగా, పౌర స్వాతంత్ర్య హక్కులు కొరకు ఆంధ్ర విద్యార్థులు వీరోచిత పోరాటాన్ని జరిపి, వీరికి అండగా వుంటున్న ప్రభుత్వ నిజరంగును బట్టబయలు చేసిన తరువాత తిరిగి నూతన సంవత్సరములో ప్రవేశించుతున్నాం. బానిస విద్యా విధానానికి ముఖ్య చిహ్నంగా వుంటున్న డిటెన్షన్ పిశాచిని మట్టుపెట్టి, దాన్ని బలపరుస్తున్న శక్తులకు గోరీకట్టిన తరువాత నూతన సంవత్సరంలో ప్రవేశించుతున్నాం. ఈచారిత్రాత్మక పోరాటాలు ఐక్యతతో సాగించి పెట్టుబడిదారీ నాయకత్వానికి తోకగా తయారైన విద్యార్థికాంగ్రెసు నాయకత్వానికి పాఠం నేర్పిన తరువాత నూతన సంవత్సరంలో ప్రవేశించుతున్నాం. బొంబాయి విద్యార్థి మహాసభ సందర్భంలో ప్రభుత్వ నిరంకుశ నిషేధాలు ప్రజాస్వామికశక్తులను అణచలేవని, భారత విద్యార్థి ప్రతినిధులు రుజువుచేసిన తరువాత నూతన సంవత్సరంలో ప్రవేశించుతున్నాం.

"స్వతంత్ర" ప్రభుత్వ అవతరణతో నూతన సంవత్సరం వికృత చేష్టలతోను, వికారపు స్వరూపంతోను ప్రత్యక్షమయింది. ప్రజాపీడకుల దోపిడి ఎక్కువైంది. కంట్రోళ్ళను తొలగించటంతో ధరలు విపరీతంగా పెరిగిపోయినాయి. బట్టలు, కాగితం, ఇతర జీవితావసరవస్తువులు అందుబాటులో లేకుండా పోయినాయి. విద్యార్థుల జీతాలు, పరీక్ష రుసుములు పెంచబడినాయి. పట్టణాలలో విద్యార్థుల జీవితం దుర్భరమైంది. విద్యాసంస్కరణలపేరుతో బానిస విద్యా విధాన ముఖ్యాంగాలు యధాతధంగా వుంచబడినాయి. వృత్తి కళాశాలలో సీట్లు హెచ్చింపలేదు. ఏ రూపంలోను సీట్లుకొరత తీర్చబడలేదు ఉపాధ్యాయుల వేతనాలు పెంచబడలేదు. పారిశ్రామిక, వ్యవ

(మిగతా 15 వ పేజీలో)



దేవురుప్పలలో నైజాం నాజీ క్రీడ
మన రాష్ట్రంలో ...?
2 వ పేజీ చూడండి

సంపాదకీయం

మన రాష్ట్రంలో కూడానా....?


నైజాంలో ఫోటోఫిట్లను రజ్వీ ఆధ్వర్యం క్రింద రజాకార్లు పోలీసులు చేస్తున్న ఘోర హింసాకాండ అందరికీ తెలుసు పదిరోజుల క్రితం దేవుళ్లపల్లమీద యీ రాక్షసమూక దాడిచేసి ప్రజలను పెట్టిన హింసలో వందో వంతు కూడా మన పత్రికలలో రాలేదు వారి దుష్కార్యాలలో ప్రథమఘట్టము ముఖచిత్రం తెలియపరుస్తుంది రజ్వీ విషపుచూపుల మాధుర్యంలో రజాకార్లు నిండు గర్భవతిని ఒయినెట్‌తో పొడిచిచంపారు ఇప్పటికీ ఆ గర్భస్థ శిశువు బయినెట్ ఎర్రజీరలలో కేరు కేరుమని అరుస్తోంది! 'స్వతంత్ర' ఇండియా ప్రభుత్వ యధాతధపు ఒడంబడిక చేసినమేలు ఇదేనా? ప్రజాసేవకుడు పోటు సత్యనారాయణని ఇంకా తదితర సంస్థాన ఉద్యమ కార్యకర్తలని పట్టి నైజాం నాజీలకు మద్రాసురాష్ట్ర ప్రభుత్వం అప్పగించిన దాని సుహృద్భావ ఫలమిదేనేమో?

నైజాం పరిస్థితులిలాఉంటే మన మద్రాసు రాష్ట్ర కాంగ్రెసు ప్రభుత్వ హయాములో కూడ అవే పరిస్థితులు వస్తున్నాయా అనిపిస్తుంది ఎక్కడో నాజీపాలనలో ఖైదీలను చంపారంటే ఆశ్చర్యపడనక్కరలేదు కుప్పవటి రైతునాయకుడు మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసు పాలనలో జైల్లో కడుపునొప్పి వచ్చి జైలు డాక్టర్లు పంపిన మందు తినగానే చనిపోయాడంటే ఏమనుకోవాలి? ఏ పరాయి పాలనలోనో విపరీతంగా లాఠీచార్జీలు జరగడం, అరెస్టుచేయబడ్డవారు చితకకొట్టబడటం జరిగితే, అది పరాయి ప్రభుత్వ సామ్రాజ్య తృష్ణ అనవచ్చు మరి మన ప్రజాప్రభుత్వ హయాంలోనే అలా జరిగితే అది ఏ తృష్ణ. కోలవెన్నులో 300 మందిని లాఠీచార్జీచేసి చివరకు 10 మందిని అరెస్టుచేశామన్నారు వారం క్రితం ప్రజాశక్తి సంపాదకులు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారిని, సహాయ సంపాదకులు శ్రీ తుమ్మల వెంకటరామయ్యగారిని అరెస్టుచేసినప్పుడు ఇద్దరినీ బాగా హింసించినట్లు తెలుస్తోంది

పైగా వారిద్దరినీ దాచారని ఆయింటివారిని ఇద్దరు ఆడవాళ్లతో సహా అరెస్టుచేసినట్లు వార్త కాని వారినికూడా క్రూరంగా కొట్టినట్లు తెలుస్తోంది కొత్తగా ఆర్డినెన్సు చేసినదాంట్లో కూడా ప్రభుత్వం ప్రకటించిన పేర్లుగలవారికి ఆశ్రయ మివ్వవద్దన్నారే? అలా అయితే పై యిద్దరి పేర్లు ప్రభుత్వం 'కావాలి లిస్టు'గా ప్రకటించలేదే? అలాంటప్పుడు ప్రభుత్వం చేసిన చట్టానికికూడా వ్యతిరేకంగా ప్రభుత్వ తాబేదారులు ప్రవర్తించటాన్ని ఏమనాలో తెలియడంలేదు తొండముదిరి ఊసరవిల్లి అయినట్లు ఈ తాబేదారుల చర్యలు మితిమీరుతోన్నట్లు వార్తలు వస్తున్నాయి దివితాలూకాలో చండ్ర రామలింగయ్యగారు దొరకలేదని ఆయన భార్యను అరెస్టు చేసినట్లు తెలుస్తోంది. ఇలాగే అనేకమంది స్త్రీలను అరెస్టుచేస్తున్నారు ఒకమెట్టు ముందుకువెళ్లి వీరులపాడులో అరెస్టుచేసిన స్త్రీలను ఘోరమూగా అవమానిస్తూ హింసించటం జరిగినట్లు తెలుస్తోంది దివి తాలూకా స్త్రీలను మండు టెండలో లంకలో ఇసుకలో నించోబెట్టి బాధిస్తున్నట్లు తెలుస్తోంది. ఒంటరిగా స్త్రీ చేతికి జిక్కుతుందా అని కొందరు రాక్షసులు పొంచి పొంచి ఉంటున్నారట

రాయవెల్లూరు జైలులో అమానుష పరిస్థితి తొలగాలని దాదాపు 180 మంది డిటెన్యూలు 15 రోజులు నిరశనవ్రతం పూనారు వారు కోరినకోర్కెలు బంధువులతో ఇంటర్వ్యూలు, ఉత్తరాలు రాసుకోనియ్యాలని, రాజకీయ ఖైదీలుగా పరిగణించబడటం మొదలగునవి ఇట్టి సామాన్యమైన కోర్కెలను ఏ సభ్యతా ప్రభుత్వమైనా అంగీకరిస్తుందని అందరూ ఒప్పుకుంటారు. కాని ప్రస్తుత ప్రభుత్వం వారి కనీస కోర్కెలనుగూడ అంగీకరించకుండా వారి ప్రాణాలతో చెలగాటులాడింది. ఈ విషయంలో 'స్వతంత్ర' రాసిన సంపాదకీయం గమనార్హమైనది ప్రభుత్వం అసలు ఈ డిటెన్యూల నిరశనవ్రతం వార్తను గూడ సరిగా అందజెయ్యలేదు

ఇదంతా ప్రభుత్వం కమ్యూనిస్టుభూతాన్ని చూపెట్టి తప్పుకుందామనుకుంటే అది ఘోర పొరపాటు కమ్యూనిస్టులు కాని అనేకమంది వ్యక్తులు దీనికి బలిఅవుతున్నారు. కాట్రగడ్డ మధుసూదనరావు, (ఘంటసాల) వెంకట్రామయ్యగార్లు ప్రభుత్వం వారికి ఎంత నచ్చజెప్పినా కమ్యూనిస్టులవరు అనేకమంది విద్యార్థుల అరెస్టవటంగూడ జరిగింది సోషలిస్టుపార్టీ సభలు అనేకం నిషేధింపబడ్డాయి మాసాలతరబడి 144 సెక్షను ఉపయోగించబడుతుంది 14వ తేదీన జైప్రకాశ్ బహిరంగసభ నిషేధించబడింది నాజీ జర్మనీలో మంచుపై స్త్రీలను పిల్లలను గంటల తరబడి నుంచోబెట్టినప్పుడు ఎర్రభూతమే పైకివచ్చింది. కాని ఇప్పుడు అధికారంలో ఉన్న ప్రభుత్వ ప్రజాస్వామికవాదులే దాన్ని ఖండించారు. కాని వారి పరిపాలనలో మంచు కాకపోతే ఎర్రని యిసుకలో అదేపని చేస్తున్నారంటే వారు ఎటువైపు దారితీస్తున్నారో ప్రజలకు వేరే యెవరూ చెప్పనక్కరలేదు కమ్యూనిస్టులు ప్రభుత్వాన్ని ఆయుధాలతో కూలద్రోయాలని చూస్తున్నారు అన్నంత మాత్రాన ప్రయోజనంలేదు ఒక్క కృష్ణా జిల్లాలోనే వందలకొద్ది యమ్ యస్ పి. సాయంతో ఒకేపర్యాయము నాలుగయిదు గ్రామాలను చుట్టుముట్టి సోదాలుచేస్తున్నారు. కనీసం విరిగిన తుపాకికట్టైకూడా ఎక్కడా దొరకినట్లు ప్రభుత్వ ప్రకటనలలోగాని ఇతరత్రా కాని తెలియరావటంలేదు అటువంటప్పుడు ప్రభుత్వం తను సాగించే నిర్బంధ విధానానికి ఎర్రరంగు పూసినంత మాత్రాన ప్రయోజనంలేదు, 'ప్రెస్సు' పత్రిక మే సంచిక సంపాదకీయంలో చెప్పినట్లు కాంగ్రెసువారి చర్యలు ప్రభుత్వ అవివేకపు నిరంకుశత్వం కమ్యూనిస్టుల ప్రాబల్యానికి దారితీస్తుంది. ఇప్పటికైనా 'ప్రజా' ప్రభుత్వం అధికారాన్ని సద్వినియోగం చేసేందుకు కృషిచేస్తుందని ఆశిద్దామా?



ఇండో సోవియట్ మైత్రి నడ్డేదెవరు

మిత్రరాజ్యసమితికి వెళ్ళిన ఇండియా ప్రతినిధి వర్గ నాయకుడు బ్లిట్జ్ ప్రత్యేక విలేఖరితో ఇన్‌టర్‌వ్యూలో కాశ్మీర్ సమస్యపై రష్యా అశ్రద్ధనుగూర్చి చెప్పిన విషయం ఇండియాలోని అభ్యుదయ కాముకులలోనూ, పత్రికలలోనూ పెద్ద దుమారం లేవతీసింది. పాకిస్తాన్ రష్యాతో రాయబారుల నియామకంలో చూపిన శ్రద్ధకూడ ఈవిషయంలో వ్యాఖ్యానించడం జరిగింది.

నెహ్రూ ప్రభుత్వ ప్రారంభ దినాలలో ఉన్న ఇండియా - సోవియట్ మైత్రి చెడుటకు ఎమైనా చిక్కు సమస్య లుద్భవించాయా అన్న ప్రశ్నకు సమాధానంగా చాలా విషయాలు మనకు గోచరిస్తాయి.

వాషింగ్‌టన్‌లో మన రాయబారుల్ని, మిత్రరాజ్యసమితిలో మన ప్రతినిధివర్గాన్ని నెత్తిన అభాండాలు వేసి అవనిందలకు గురి అయేటట్లుగా ఆంగ్లో - అమెరికన్లు వత్తిడి తేస్తుంటే మాస్కోలోని రాయబారవర్గం చెప్పుకోదగ్గట్టుగా స్నేహ సంబంధాలను పెంపొందింపలేకపోయింది. చివరకు ఢిల్లీలోని నెహ్రూ ప్రభుత్వంకూడా ఇండియా - సోవియట్‌ల మైత్రి అభివృద్ధి అయేందుకు చేసే ప్రయత్నాలకు దోహదం ఇవ్వకపోగా చెడగొట్టుతోంది. నున్ని అడ్డేశక్తి...?

రాజకీయాల మాట అటుంచి సాంస్కృతిక వ్యాపార సంబంధాలలోకూడ రష్యాతో మిత్రత్వం కలిగి ఉండటానికి అడ్డువచ్చే- సిగ్గుపడే విపరీత వితర్క మనస్తత్వాలను ఇండియా ప్రభుత్వం అభివృద్ధి చేసుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఇండియా ఇవ్వగలిగిన సరుకులకు బదులుగా ఇండియాలోని లక్షలాది ఆర్తులకు కావలసినన్ని గోధుమలను రష్యా ఇవ్వగలదని ముందుగా నెహ్రూలో నమ్మకముంచి మాలటోవ్ చెప్పిన విషయం అందరికీ తెలుసు. కాని ఇండియా ప్రభుత్వం ఆ విషయంలో ఎక్కువ ఆశక్తి చూపలేదు. చాలా కాలం అయిన తర్వాత ఆహారపరిస్థితి విషమ దశకొచ్చిన తర్వాతనే కొద్దిరోజుల క్రిందట తిరిగి ఇండియా ప్రభుత్వం రాయబారాలు సాగిస్తోంది.

యుద్ధంలో అనేక కష్టాలను సహించిన వారి ప్రజల అవసరాలే ముందుగా వారు చూచుకొన్నా సోవియట్ రష్యా, జకోస్లోవేకియా బల్గేరియా, యుగోస్లోవియా మొదలగు తూర్పు యూరప్ దేశాలు ఆహార పదార్థాలే కాక యంత్ర సామాగ్రినుంచి దున్నే ట్రాక్టర్ల వరకు, అన్నీ ఎగుమతి చేసేందుకు ఇండియాతో వ్యాపార ఒడంబడికలు చేసుకునేందుకు ఆశక్తి చూపుతున్నాయని నమ్మదగిన అధికారుల ద్వారా తెలుస్తోంది. కాని ఇండియా ప్రభుత్వం యూరప్‌లోని పరాన్న భుక్కులగు అమిరికా ఏజంట్లలా, సోవియట్ రష్యాతో మైత్రికొరకు చేయవలసిన విధంగా ప్రయత్నాలు చేయటం లేదు. వారిదృష్టి అటు ప్రసరించటం లేదు.

కమ్యూనిష్టు ప్రభుత్వమని ఎవరో గోలి కేకలు పెట్టినంత మాత్రాన ఇరుగు పొరుగున స్నేహాన్ని వాంఛించే ఒక పెద్దదేశంతో కనీసం ఆర్థిక సంబంధాలను నెలకొల్పుటకు నెహ్రూఇండియా ఇంత అసమర్థమైనదానని రష్యన్ ప్రజాభిప్రాయం మనపై సన్నగిల్లవచ్చు—వ్యతిరిక్తమయ్యేలా అయినాఆశ్చర్య పడాల్సిందేమీ ఉండదు.

• బ్లిట్జ్

కాంగ్రెసు అధికారంలోకి వచ్చి ఏడాది అయినా ప్రజాసామాన్యానికి అది ఏమీ చేయలేదనీ తత్ఫలితంగా ప్రజలకు కాంగ్రెసుమంత్రి వర్గాల యెడల విశ్వాసం సన్నగిలుతూందనీ మే 22 వ తేదీ సంపాదకీయంలో "స్వతంత్ర" పత్రిక వ్రాసింది. దొంగవ్యాపారులు, ధనికులకు కాంగ్రెసు ప్రభుత్వాలు అండగా నిలబడుతున్నాయనీ, అందుచే అన్ని వర్గాలక్షేమం కోరుతున్నామనే వారి ఘటనను నమ్మేవారు క్రమంగా తగ్గిపోతున్నారనీ, వ్రాసింది. ఇందువల్ల క్రమంగా కాంగ్రెసుప్రభుత్వాలకు తీవ్రవాదులకు మధ్య కలహబీజాలు మొలకలెత్తుతున్నాయంటూ 'స్వతంత్ర' యిలా వ్రాసింది.

"ప్రస్తుతం కాంగ్రెసు - కమ్యూనిస్టుల మధ్య ఇగాదా చీనా అంతర్యుద్ధంగానే విషాదకరరూపం తాల్చుతూంది... చైనాలోవలెనే ఇండియాలో జాతీయ ప్రభుత్వం స్వార్థపరులైన భూస్వాముల - పెట్టుబడిదారులచేతిలో కీలుబొమ్మ అయి; ఆర్థిక దుస్థితిని మరింత తీవ్రపరచి, అంతర్యుద్ధానికి దారితీసే ప్రమాదం

స్వతంత్ర వ్యాఖ్య

వుంది. వ్యతిరేకపార్టీల ప్రజాస్వామికహక్కులురద్దు చేయబడుతున్నాయి. ఇలాంటి ప్రభుత్వము చైనాలోవలే విదేశి సామ్రాజ్యవాదుల అండతోగాని బ్రతికిలేదు

"దేశమంతటా తీవ్రవాదులపైన ముఖ్యంగా కమ్యూనిస్టులపైన కాంగ్రెసు ప్రభుత్వం దాడి ప్రారంభించింది. 'ప్రజారక్షణ చట్టాల' పేర వేలకొలది ప్రజలు జైళ్ళకు పంపబడుతున్నారు. కోర్టులలో విచారణ చేయబడే హక్కును కూడ ప్రభుత్వం నిరాకరించుతూంది. 'లా'కు విరుద్ధంగా ప్రవర్తించి నందుకుగాక, ప్రభుత్వాధికారులు శాంతికి భంగం చేస్తారని తలంచి నందున వేలకొలదీ డిటెయిన్ చేయబడుతున్నారు. పశ్చిమ బెంగాలులో కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడింది. ఉత్తర మలబారులోనూ, ఆంధ్రలో కొన్ని ప్రాంతాలలోనూ పోలీసులతో ఘర్షణలో డజన్లకొలదీ కమ్యూనిస్టులు కాల్చివేయబడ్డారు. కమ్యూ

(మిగతా 14 వ పేజీలో)

చిన్న కథ ★

చిన్న అబ్బాయి

రచన

మాక్సిం గోర్కీ

80 సం॥లకు పూర్వం ప్రఖ్యాత రచయిత మాక్సిం గోర్కీ జన్మించాడు. పేదకుటుంబంలో పుట్టిన గోర్కీ రచనలలో ఒక కుటుంబం, ఒక వర్గమూ కాక సమాజం అంతా గోచరిస్తుంది. బైస్టాండర్, మదర్, లాంటి నవలలను, యెగోర్ బులిచోవ్, ఎనిమీస్ లాంటి నాటకాలను, అసంఖ్యాక కథలను రచించి ట్రాట్స్కీవాదుల కుట్రకు బలి అయాడు. 1936 జూన్ 18న ఆయన అమరజీవి అయాడు. వార్షికోత్సవ సందర్భంలో ఆ మహామహుని జ్ఞాపక చిహ్నంగా ఆయన రచించిన ఈ చిన్నకథని ప్రచురిస్తున్నాం — సం.

ఇది చాలా సామాన్యమైన కథ - ఇలాంటి చిన్నకథ చెప్పటమంటే చాలాకష్టం.

అప్పుడు నేను చాలా చిన్నవాణ్ణి. ఆదివారం వచ్చిందంటే చాలు మా బజార్లో వున్న పిల్లవాళ్ళనందర్నీ పిలిచేవాడిని. వేసవికాలాల్లోనూ, వసంతకాలాల్లోనూ వాళ్ళందర్తో కలిసి పొలాల్లోకీ, అడవుల్లోకీ పరుగెత్తేవాడిని. పిట్టల్లా హుషారుగా వుంటే ఆ పిల్లల్తో స్నేహం చేయడం అంటే చాలా యిష్టపడేవాడిని నేను.

పట్టణంలోని యిరుకుసందుల్నీ, దుమ్ము బజారుల్నీ వదిలిపెట్టి పొలాల్లోకి పరుగెత్తటమంటే సరదాపడేవాళ్ళు పిల్లలందరూ. వాళ్ళు తల్లుల్నడిగి రొట్టెముక్కలు మూట కట్టుకు తెచ్చుకునేవాళ్ళు. నేను తియ్యటి లాజెంజెస్ కొనుక్కునేవాడిని. గంతులేసే గొర్రెపిల్లల్తో గొల్లవాడిలా పొలాల్ని దాటుకుంటూ వసంత వస్త్రాల్ని కట్టుకున్న పచ్చటి అడవుల్లోకి గెంతుతూ పరుగెత్తేవాడిని.

తెల్లవారుఝామున - చర్చి గంటలు మోగుతూండగానే - మేం పట్టణాన్ని వదిలిపెట్టి వచ్చేసేవాళ్ళం. మా పిల్లలు చిరుపాదాల కట్టుకున్న గజ్జెల మోతలూ, మా అడుగులు లేపిన దుమ్మూ మాకు సహవాసంగా ఉండేవి.

సూర్యుడు నెత్తిమీద కెక్కేటప్పటికి పిల్లలందరూ ఆడి ఆడి అలసిపొయ్యేవారు. ఇంక అప్పుడు అడవి చివరికి చేరుకుని తెచ్చుకున్న రొట్టెముక్కల్తో దంతపురాణం కథ చెప్పేవారు. మాలో చిన్నపిల్లలు పొదల నీడల్లో పచ్చగడ్డిమీద వెల్లకిలా పండుకుని కునుకు తీసేవారు. మాలోకల్లా పెద్దపిల్లలు నాచుట్టూ చేరి కథలు చెప్పమని వాళ్ళావేళ్ళా పడేవారు. నేనుగూడా వాళ్ళు అడిగీ అడగడంతోటే యేదో ఒక పిచ్చాపాటీ మొదలుపెట్టేవాడిని. ప్రతి యువకుడికీ ఒక విధంగా గమ్మత్తయిన గర్వమూ, నమ్మకం వుండని ఆత్మవిశ్వాసమూ వుంటాయి. తనంటేనూ ప్రపంచం అంటే తనకున్న అల్పజ్ఞానమంటేనూ నాక్కూడా యీ లక్షణాలు వుండేవనుకుంటాను. ఐనా బాగా తెలిసినవాళ్ళమధ్య కూర్చున్న యిరవైయేళ్ళ కుర్రవాడినన్నట్లుండేది నాకు.

కప్పులా మా నెత్తులపైన పరచుకున్న విశాలాకాశం నిండుకుండలా. నిశ్శబ్దంగా మా కళ్ళ ముందున్న అడవీ చల్లగా మా శరీరాల్ని తాకుతూ పోయే చక్కని గాలీ. ఎవరో చెవిలో వూదినట్లుండేది. అడవి నీడలు అటుయిటూ వణికిపోతుండేవి మళ్ళీ మా ఆత్మల అంచులదాకా నిశ్శబ్దమే నిశ్శబ్దం.

విశాల నీలాకాశంలో మబ్బులు నెమ్మదిగా యీతలు కొడుతూంటే, సూర్యకిరణాలతో వేడెక్కిన భూమి ఆ ఆకాశం వైపుకు తలెత్తి చూస్తూంటే - ఆ ఆకాశం అంతా రొంతో చల్లగా వున్నట్లనిపించేది. ఆ ఆకాశంలో కరిగిపోయే మబ్బుల్ని చూస్తూంటే మనసు విస్తుపోయేది

నా చుట్టూ ముసురుకొని కూర్చున్న ఆ పిల్లలు - జీవితంలో వుండే కష్టసుఖాల్ని చవి చూచేందుకు వచ్చిన పిల్లలు

అలాంటి ఆ రోజులంటే నాకు చాలా యిష్టం. కడుపునిండా, పుష్టిగా భోజనం చేసినట్లుండేది. అప్పటికే జీవితంలో దాక్కున్న చీకటి మూలల్లో తారట్లాడింది నా ఆత్మ. చిన్నబిడ్డల వూహల్లోనూ, భావాల్లోనూ స్నానంచేసి సాంత్వనానందాలు పొందింది.

ఒకనాడు - నేనూ, పిల్లవాళ్ళు కలసి పట్టణం దాటి పొలాల్లో అడుగు పెట్టామో లేదో ఒక అపరిచితుడు కన్పించాడు మాకు. అతనొక చిన్న యూదుడు. చెప్పులు లేని కాళ్ళు చిరిగిపోయిన చొక్కా. నల్లబడ్డ కనుబొమ్మలు, సన్నగా బక్కపలచగా వున్నాడు. అతని తలనిండా గొర్రెబొచ్చులా వుంగరాలు తిరిగిన జుట్టూ, ఏదో విచారం పట్టి పీకుతున్నట్లుగావుంది అతని ముఖం. అప్పటిదాకా అదేపనిగా యేడ్చినట్లున్నాడు. కాంతిలేని అతని నల్లకళ్ళరెప్పలు వాచిపోయి యెర్రబడ్డాయి. ఆ ఆకలిగొన్న ముఖంలో వాటిని చూడకుండా వుండటం సాధ్యం కాదు. అతనూ మా పిల్లల గుంపులోకి చొచ్చుకొచ్చాడు. బజారుమధ్య, ఉదయపు గాలుల్తో చల్లబడ్డ దుమ్ములో కాళ్లు పాతుకొని మరీ నిలబడ్డాడు. అంతవరకూ అతని చక్కని నోటిని కప్పుతూన్న నల్లటి పెదవులు భయంతో వణకిపోయినవి. కన్నుమూసి తెరిచే లోపుగా ఒక్క గంతులో వీధిప్రక్కకెళ్ళి నిలబడ్డాడు.

"పట్టుకోండి! పట్టుకోండి!! ఆ యూద కిల్లివాణ్ని పట్టుకోండి!" అంటూ మా పిల్లలందరూ ఒక్కసారి గొల్లుమని కేకలేశారు

(మిగతా 18 వ పేజీలో)

తెలంగాణా భవిష్యత్తు ఉజ్వలం

రమేష్ థాపర్ కధనం

★

రమేష్ థాపర్ 'టైమ్సు ఆఫ్ ఇండియా'కు సహాయ సంపాదకుడుగానూ, ఫ్రీప్రెస్ ఆఫ్ ఇండియాకు అంతర్జాతీయ వార్తాసంపాదకుడుగానూ పనిచేశాడు. 26 సం॥ల యువకుడు. హైద్రాబాద్ నిజ పరిస్థితులను తెలుసుకోవాలని పర్యటనచేసి, 'హైద్రాబాద్ తుపాన్' అనే గ్రంధాని రచించాడు. అందులోని భాగాల్ని ఈ క్రింద ప్రచురిస్తున్నాం. —సం॥

"ఒకవర్గం, తనకు వ్యతిరేకంగావున్న వర్గాలనన్నింటినీ రూపుమాపేందుకు ప్రభుత్వాన్ని ఆయుధంగా వుపయోగించుకుంటుంది అన్నవిషయాన్ని అందరూ అంగీకరిస్తారు. హైదరాబాద్ గూడా అలాంటి ప్రభుత్వాల్లో ఒకటే......

"1100 మంది భూస్వాములూ, జాగీర్దార్లూ, దేశముఖులూ, కొద్దిమంది పారిశ్రామికాధిపతులూ కలిసి ఒక ధనిక వర్గాన్ని సృష్టించుకున్నారు యీ సంస్థానములో. ఈ వర్గం వుత్పత్తిసాధనాల్నన్నింటినీ హస్తగతం చేసుకుంది. సంస్థానములోవున్న భూమిలో 3/5 వంతు భూమి— అంటే షుమారు మూడుకోట్ల యెకరాల పైచిల్లర— వీరి పేరిటవుంది. అన్నివిధాలా అపఖ్యాతి సంపాదించుకున్న ఒక్క నైజాంనవాబు చేతుల్లోనే 50 లక్షల యెకరాల పైగా వుంది.

"ఇలాంటి భూస్వామిక విధానంతోనూ, దోపిడీవిధానంతోను రాజీపడడంఅంటే....! కనుకనే పాలకులకూ, పాలితులకూ వైరుధ్యం యేర్పడింది. పోరాటం సాగింది. ఆపోరాటం గూడా ఒక నిర్ణీతస్థాయిని అందుకుంది. హైద్రాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరుతుందాలేదా అనేదేకాదు యిప్పటిసమస్య. సంస్థానప్రజల ప్రజాస్వామ్యహక్కుల్ని, కోరికల్ని గొంతుపిసికి చంపుతున్నారు సంస్థానాధీశులు. సంస్థానాధీశుల యీ దారుణ నిరంకుశ నిర్బంధవిధానం గడచిన 200 సం॥ల నుండీ రైతుల్నీ, కూలీల్నీ పీల్చివేసింది. పస్తులు పడకోబెట్టింది. నిర్బంధించింది. అణచివేసింది. ఇప్పుడు రైతులూ,కూలీలు తమబలాల్ని సమీకరించుకొంటున్నారు. కేంద్రీకరిస్తున్నారు. ఆ ప్రభుత్వయంత్రాన్ని తమస్వాధీనం చేసుకునేందుకు యత్నిస్తున్నారు. ఇది-పత్రికల్లో మనంచూచే శీర్షికల వెనకవున్నకధ....

"నైజాంనవాబూ, అతనితొత్తులూ తెలివితక్కువవాళ్లుగాదు. మనప్రభుత్వనాయకవర్గానికున్న భయాల్నీ,బలహీనతల్నీ చక్కగా అంచనావేసుకున్నారువాళ్లు. తరువాత్తరువాత వాళ్లువేసుకున్న అంచనాలు నిజమేనని తేలిపోయింది. ఇండియాప్రభుత్వం 'ఒకసంవత్సరంపాటు యధాతధపు ఒడంబడిక'ని అంగీకరించి నపుడు భుజాలు యెగరవేసుకున్నారు వాళ్లు. ఈ 'సంవత్సరంపాటుకాలం'లో సంస్థానంలో చెలరేగే విప్లవశక్తుల్ని తుదముట్టించవచ్చుననీ, తర్వాత ఇండియాప్రభుత్వంతో చేతులు కలపవచ్చుననీ ఆశించారు. సుఖస్వప్నాలుకన్నారు. పాపం! ఆకలలన్నీ పీడకలలుగా మారాయి...

కాశింరజ్వీ మజ్లీస్ - ఎ - ఇత్తెహాదుల్ ముస్లిమీన్ గూండాలకి నాయకుడు. ఇతను ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ-ఇండియా ప్రభుత్వంతో చేసుకున్న యధాతధపు ఒడంబడిక నైజాం ప్రభుత్వపు శత్రువు-ఇండియాను ఒక సంవత్సరం వరకూ తాత్కాలికంగా తటస్థం చేసేందుకు ఉపయోగిస్తుందనీ యీ లోపుగా సంస్థానాంతర్గత శత్రువుల-ప్రజాశక్తుల-రూపు మాపేందుకు అవకాశం చిక్కుతుందనీ, యీకాస్తపనీ అయిపోయిన తర్వాత హైదరాబాద్ తప్పకుండా తన "స్వాతంత్ర్యాన్ని" నిలబెట్టుకో గలదనీ అన్నాడు..

"కె. యమ్ మున్షీ. హైదరాబాద్‌లో ఇండియా ప్రభుత్వపు యేజెంట్ జనరల్ 'యధాతధపు ఒడంబడిక'ని గురించి యీయన యింకో విధంగా అభిప్రాయ పడ్డాడు. 'ఇది రుచి చూసేందుకు చేసుకున్న పెళ్లి. ఈసంవత్సరం కాలంలో బిడ్డపుట్టేటట్లయితే యీ పెళ్లి స్థిరమౌతుంది. నేను హైదరాబాద్ మంత్రసాని పని చేసేందుకు వచ్చాను. అందులోనూ బ్రాహ్మణి. ఈసంవత్సరం లోపుగానే మంచి అందమూ, బలమూ వున్న బిడ్డ పుడుతుందని నాకు గట్టినమ్మకం వుంది అన్నాడ యీయన..

"ఇండియా ఏజంట్-జనరల్ గారు అపరేషన్లు చేయటం మొదలు పెట్టాడు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు నాయకుల్ని కలుసుకున్నాడు. అప్పటివరకూ స్వామీ రామానందతీర్థ నాయకత్వంక్రింద స్టేట్ కాంగ్రెస్ నైజాం నిరంకుశత్వాన్ని మొగమాటం లేకుండా విమర్శిస్తూండేది వ్యతిరేకిస్తూండేది. అధికారరీత్యా నైజాం గొడుగు క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం కావాలనీ అన్నప్పటికీ నిజమైన ప్రజా స్వామికం కావాలనీ,సంయుక్త ప్రజా పోరాటం కావాలనీ అంటూ విచ్చిన్న శక్తుల్ని యెదిరిస్తూండేది. కాని తర్వాత మున్షీ గారి సలహా పనిచేసింది మున్షీతో మంతనాలు జరిపింతర్వాత పోరాట సంస్థల్లోని విప్లవ శక్తుల్ని యెదిరించ సాగింది స్టేట్ కాంగ్రెసు.

"కాని-హైదరాబాద్ ప్రజల్ని మోసగించటమనేది అంత సుసాధ్యమైన పనికాదని స్వామీ రామానంద తీర్థా, వారి అనుచరులూ త్వరలోనే తెలుసుకోక తప్పిందికాదు.

"సంస్థానంలోని రైతుల్లో ఒక అపూర్వ చైతన్యం వెల్లివిరిసింది. 170 లక్షల మంది సంస్థాన ప్రజల ముఖ్య కోరికలకన్నింటికీ కార్యరూపాన్నిచ్చారు యీ రైతులు.

"తెలంగాణా!

(మిగతా 12 వ పేజీలో

మలబారులో

జైళ్ళు, తుపాకులు ఆకలికి ఆహారమా?

కె పి ఆర్ గోపాలన్, సర్దార్ చంద్రోత్ కె. కున్హాంబు, యీ ముగ్గురు కమ్యూనిస్టు నాయకులను పట్టుకోవటంతో కేలప్పన్ మొదలగు కాంగ్రెసు నాయకులు "కమ్యూనిస్టులను అణిచేశాం" అని ప్రచారం ప్రారంభించారు ప్రభుత్వం "పరిస్థితులు అదుపులోకొచ్చాయి" అని ప్రకటనచేసింది.

కాని మే 27వ తేదీన కాంగ్రెసు దినపత్రిక 'మాతృభూమి' లో

"మే 27 న కమ్యూనిస్టుల నాయకత్వాన ప్రజాసమూహం, కొట్టయంతాలూకా, తోలంబ్రాలో పోలీసులకు భూస్వాములకు ఏజంటయిన చందుకుట్టి ఇంటిలోని ధాన్యాన్ని అక్టీని వశపరచుకొన్నారు"

దీనిని సరియైన దృష్టితో చూస్తే, ఆకలిగొన్న ప్రజలు చందుకుట్టిదగ్గర దాయబడిన ఇంకా కొంత ధాన్యాన్ని బయటికి తీశారు అని అర్థమవుతుంది.

ప్రభుత్వ నిర్బంధ విధానాన్ని సమర్థించుకొనుటకు ఈ మాదిరి వార్తలను ఒకవేపు వేస్తూ రెండవవేపున ప్రభుత్వం పరిస్థితులు అదుపులోఉన్నాయని ప్రకటిస్తోంది కేలప్పన్ మొదలగు కాంగ్రెసునాయకులు పర్యటన చేస్తూ రాజ్యరక్షణసమితి పేరుతో గూండాలను కాంగ్రెసు వ్యక్తులను, కమ్యూనిస్టులను ఇతర అతివాదులను వేటాడుటకు తయారు చేస్తున్నారు

కేరళ సోషలిస్టులు కున్హిరామన్ నాయకత్వాన కేలప్పన్‌కుబంట్లుగా పనిచేస్తున్నారు. కున్హిరామన్ ప్రకటనలపై ప్రకటనలు దంచుతున్నాడు,

ప్రజలకు తిండిలేదు. ఆహారం ప్రభుత్వం సరిగా సప్లయి చెయ్యదు ప్రజలే ముందుకు వచ్చి దొంగవర్తకులను, బయటికి లాగుతోంటే ఈ దొంగలందరూ కాంగ్రెసు ముసుగులో చేరుతున్నారు వారిని రక్షించేందుకు ప్రభుత్వము ప్లటూన్‌లకు ప్లటూన్లే సైన్యాన్ని పంపుతోంది కొట్టయింలాజా దగ్గర ధాన్యాన్ని ప్రజలు పట్టుకున్నప్పుడు, రవనీశ్వరం దగ్గర ఈ మాదిరిగానే ధాన్యాన్ని పట్టుకున్న ప్రజల మీదే నిర్బంధ విధానం ఉపయోగిస్తుంది ప్రభుత్వం విజయవాడలో ఆలపాటి కుటుంబరావుని జనపవిత్తులు వ్యాపారంలో పట్టుకున్నప్పుడు జరిగిన తతంగమే ఇప్పుడు కేరళలో జరుగుతోంది మానవ ముఖ్యావసరమైన ఆహార ధాన్యాదులు లేకపోవటంవలన ప్రజలు తప్పనిసరిగా కార్యరంగంలోకిరావలసివస్తోంది. ఆకలిగొన్న ప్రజలను శాంతిపేరిట ప్రభుత్వం వేటాడుతోంది

కాని ఎమ్ ఎస్ పి, చేసే ఈ నుష్కార కార్యాలవల్ల ప్రభుత్వపు అసమర్థతవల్ల, ప్రభుత్వం కాంగ్రెసు నాయకులు జెన్మిలకు భూస్వాములకు రక్షణ ఇవ్వటంవల్ల ప్రజలలో అసంతృప్తి హెచ్చయి పోరాటానికి సిద్ధమవుతున్నారు

కద్దికి గ్రామంపై పోలీసుదాడి జరిగిన తర్వాత గ్రామంలో "ఉన్న స్త్రీలందరూ, పోలీసులు నాశనంచేసిన కుండెబొచ్చి దగ్గర నుంచి తీసుకుని ఊరేగింపుగా గ్రామకాంగ్రెస్ అధ్యక్షుని దగ్గరకు తీసికెళ్ళి "ఇవి మీరు, మీ ప్రభుత్వం మాకిచ్చిన రక్షణ. మాకుపెట్టిన తిండి" అని నిలవదీసి అడిగారు

దొంగనిల్వలు బయిటికితీసే వుద్యమం ఉత్తరమలబారునుంచి దక్షిణప్రాంతానికి కూడా ప్రాకుతోంది. వల్లువాన్ తాలూకా వాకూర్ గ్రామంలో ఒక బస్తాబియ్యం దొంగతనంగా తీసుకుపోతోంటే స్త్రీలు పిల్లలు పట్టుకుని ప్రజలకు పంచినట్లు తెలుస్తోంది. పాతుక్కు

(మిగతా 13 వ పేజీలో)

ఎ. పి. ఐ. సృష్టి

అబద్ధం — అసత్యం

ప్రతినిత్యమూ వస్తున్న, కమూనిస్టులు రజాకార్లతోనూ, నైజాం ప్రభుత్వ పశుబలంతోనూ చేస్తున్న పోరాటవార్తలు, కమ్యూనిస్టులు నైజాంతో కలిశారని ఎ.పి.ఐ సృష్టించినవార్త బండారం బయటపెట్టున్నాయి ప్రజలు క్రమంగా సత్యాన్ని గ్రహించారు.

మద్రాసులోని 'మార్చి' పత్రికా విలేఖరి స్టేటు కాంగ్రెసువారి అభిప్రాయం తీసుకుందామని కార్యాచరణసమితి కార్యాలయానికి వెళ్ళాడు స్టేటు కాంగ్రెసు కార్యవర్గ సభ్యులైన వైశంపాయన్, గోవిందదాస్ ష్రాఫ్ గార్లను కలిసి మాట్లాడితే, "అబద్ధం - అసత్యం"అని ఎ పి ఐ. వార్తపై అభిప్రాయమిచ్చారు. వారిలా అన్నారు "ఇండియా ప్రభుత్వం పెట్టుబడిదారుల కీలుబొమ్మ అనే కారణంపై హైదరాబాద్ ఇండియన్ యూనియన్‌లో చేరటం సమస్యపై కమ్యూనిస్టులు చెప్పే దానితో మేం ఏకీభవించలేం దానిని మేం ఖండిస్తున్నాం కాని కమ్యూనిస్టులను మేం వ్యతిరేకిస్తున్నా, శత్రువులతో - నైజాం ప్రభుత్వంతో, రజాకార్లతో - కమ్యూనిస్టులు కలిశారని కమ్యూనిస్టులమీద వేయబడిన ఈ అభాండాన్ని మేం అంగీకరించలేం" విలేఖరి స్టేటు కాంగ్రెసువారు ఈ విషయమై వహించిన మౌనమువలన వతానం అంగీకారంగా ప్రజలు అర్థం చేసుకోవాలాఅనిఅడగగా కార్యాచరణసమితి వారు రెండు మూడు రోజులలో ఒక ప్రకటన చేస్తారని చెప్పారు కాని ఇంత వరకు ఎటువంటి ప్రకటన రాలేదు పాఠకులు ఎందువలనో ఊహించుకోగలరా?

మార్చి డస్టుమన్, జూన్, 9

నైజాంతో రాజీ … …
…. ప్రజలకు ద్రోహంచేయడమే

మా రాజకీయ విలేఖరి

హైద్రాబాద్, 15-6-48

రాజీ ప్రయత్నాలు జోరుగా సాగుతున్నాయి. లాయిక్ అలీ మున్షీ ప్రయాణాలు ప్రణయ దంపతుల్ని మురిపిస్తున్నాయి. పండిట్, మౌంటుబాటెన్, లార్డ్ మాంక్టన్‌లు తీవ్ర చర్చలు కొనసాగిస్తారు. అహింసా యుతంగా నైజాం సమస్యను తేల్చాలని.

ఇండియా ప్రభుత్వం యిచ్చిన ఆ కనీస షరతుల (కోర్కెలు అంటేనే భాంగుంటుందేమో!)ను కూడా నైజాం ఒప్పుకోనందున రాయబారాలు మొదటిదశకే వచ్చాయి.

'చూసుకో యీ నేలమీద అడుగుపెట్టండి' అని నెహ్రూపండితుని గర్జన ఇంకా మాటుమణగకుండానే రజాకార్లు నందిగామ తాలూకాలో ఒక గ్రామంపై దాడిచేసి సర్వనాశనం చేశారు. 'సైన్యాల్ని హైద్రాబాద్ దాకా నడుపుతాం' అని ప్రభుత్వం బాకా "ఊదుతోంది.

తిరిగి రాయబారాలు సఫలం కావచ్చునని ఇక్కడి స్టేట్ కాంగ్రెసు వర్గాలు ప్రభుత్వ వర్గాలు నమ్మకంగా చెబుతున్నారు.

రాజీ ప్రకారం విదేశ వ్యవహారాలు రైల్వేలు సైన్యం మాత్రం 10 సం॥ దాకా ఇండియా ప్రభుత్వ హయాంకి లోబడి ఉంటాయట. హిందువులతో కూడిన తాత్కాలిక ప్రభుత్వాన్ని రాజ్యాంగ నిర్మాణ సభని ఏర్పర్చడమే ఈ ఒడంబడికకు ప్రాతిపదిక అని తెలుస్తోంది. హిందువులలో నిమ్న జాతులవారు కూడా కలసి ఉంటారు. స్టేటు కాంగ్రెసు వారు దీన్ని ఆమోదిస్తారని తెలుస్తోంది.

రజాకార్ గూండాలను నిషేధించడం విషయంకూడ ప్రస్తుతం ఒత్తిడిచేయరని నమ్మకంగా తెలుస్తూంది. ఈవిషయాన్ని ఒడంబడిక అనంతరం ఏర్పడే తాత్కాలికప్రభుత్వానికి వదలివేస్తారు. ఆప్రభుత్వంలో ఇత్తిహాదుల్ ముస్లిమన్ నాయకులుకూడ వుంటారు కాబట్టి తమకేమీ భయంలేదని రజాకార్ గూండాలు చెప్పుకుంటున్నారు.

ఈవిషయాలన్నిటిని వింటున్న ప్రజలు, ముక్కుమీద వేలువేసికుంటున్నారు. కమ్యూనిస్టులపై రజాకార్లతో కలసిపోయారనీ, నైజాంప్రభుత్వంతో లాలూచీ అయ్యారనీ నిందలువేసిన పెద్దమనుష్యులే ఇపుడు రజాకార్ గూండాలనాయకుడైన కాశింరజ్వీతోనూ, నైజాంనవాబుతోనూ కలసిపోతున్నారని ఆశ్చర్యపడుతున్నారు. తెలంగాణాలో వందలకొలదీ గ్రామాలను భస్మీపటలంచేసిన, తెలుగుతల్లులను అవమానించిన రజాకార్ల నాయకులతో కలసి ప్రభుత్వం ఏర్పరచడానికి సిద్ధపడుతున్న స్టేటుకాంగ్రెసు నాయకులను అసహ్యించుకుంటున్నారు.

రజాకార్ గూండాలతోనూ, నైజాంమిలిటరీతోనూ విధివిరామం లేకుండా పోరాటం సాగిస్తున్న తెలంగాణా ప్రజాసైన్యాలను ప్రజలంతా మెచ్చుకుంటున్నారు. తమరక్తం ధారబోసి పోరాడుతున్న కమ్యూనిస్టులపై నిందలువేసిన పత్రికలను, సిగ్గువిడిచి అబద్ధాలను సృష్టించారని ప్రజలు తిడుతున్నారు.

సంస్థాన ప్రజలలో నూటికి 11 మంది మాత్రమున్న ముస్లిములకు ప్రభుత్వంలోనూ, శాసనసభలోనూ నూటికి 40 వంతులు స్థానాలుండే షరతు పూర్తిగా డెమాక్రసీకి విరుద్ధమని మేధావులు ఆక్షేపించుతున్నారు. రజాకార్ గూండాలనాయకులకు స్థానమున్న ప్రభుత్వం వల్ల ప్రజలకేమీ మేలుజరగదనీ, వారికష్టాలు ఎప్పటివలెనే దుర్భరంగా వుంటాయని ఆక్షేపించుతున్నారు.

నైజాంనవాబుతో బిర్లా-టాటాల మిలాఖత్‌ను యీ ఒడంబడిక తెలుపుతూందనీ, దేశముఖులు జాగీర్దారుల దోపిడిని రక్షించడానికే ఇండియాప్రభుత్వం యీ ఒడంబడిక చేసికొంటూందనీ, మరొక "యథాతథపు ఒడంబడిక" అనీ ప్రజలు తీవ్రంగా విమర్శించుతున్నారు.

నిన్నటిదాకా పోరాటంలేని ప్రాంతాలకు కూడా విముక్త నైజాం విప్లవ పోరాటం అలుముకుంటుంది. ఫాసిస్టు రజాకార్ల హోమగుండంలో ఆహుతి అవుతున్నారు. పోరాటం తీవ్రరూపం ధరిస్తోంటే స్టేటు కాంగ్రెసు బురఖా తగిలించుకొని దేశభక్తిపేరుతో ప్రజాసేవకులను పట్టించటం, వార్తలను అందచేయటం, చేస్తున్న ప్రజాద్రోహులకు కాళ్ళక్రింద నీళ్లుచేరుతున్నాయి. హుజూర్ నగర తాలూకా రాజపాడుగ్రామ కాపరస్థుడు కజ్జాల వెంకటరెడ్డికూడా ముసుగు దొంగలలో ఒకడు. ప్రజలకు భయపడి జాబులద్వారా కార్యకలాపాలు సాగింపచూచాడు ఆయన నైజాం పోలీసు జమేదారుకు వ్రాసిన లేఖ ఇది.

జమేదార్ సాహెబ్ గార్కి—

గౌరవమైన అయ్యా,

ఇక్కడ మేమంతా కులాసా. మీదగ్గర నుంచి ఈమాటే వినాలని కుతూహలపడుతున్నాను. ఇక్కడ నీచర్యలను, నడకలను ప్రజలు చాలాజాగ్రత్తగా కనిపెట్టున్నారు. నేనుమీదగ్గరికి వచ్చినట్లయితే ఇక్కడివారు అనుమానపడి, భోగట్టాను ఆంధ్రమహాసభ వాలంటర్లకు పంపెదరు. తహసిల్దార్ గారిని కలుసుకోటం కూడాచాలాకష్టతరమైనపని.

ఏది ఏమయినాయూనియన్ ప్రాంతంలోని భోగట్టాను మీకు పంపేందుకు చాలా యిష్టపడుతున్నాను. పుదుగుల దగ్గర 30 మంది పోలీసులు రామాపురం దగ్గర 10 మంది కాట్రపాడు దగ్గర 5 గురు, ఉన్నారు.

ఈ భోగట్టాను తహసీల్దార్ సాహెబ్ వారికి అందచేయ గోర్తాను. నావిషయాన్ని గురించి కూడా వారికి చెప్పగోర్తాను. ఈలేఖ తీసుకువచ్చిన అతనిని మీరు దీవించ గోర్తాను.

సెలవు

మీ

కె. వెంకట రెడ్డి

ఇటువంటి ద్రోహులున్నా నాయకులు రాజీకై ప్రాకులాడినా, ఇంకా అనేకమంది యువకులు ప్రజా సేవకులుస్టేటుకాంగ్రెసులో ఉన్నారు. బుర్ఖా రాయుళ్ళ ప్రవేశంతో వారు బయటకి రాక తప్పటంలేదు.

తెలంగాణా వీరులు నైజాంప్రజాసామాన్యం ఈరోజు యథాతథపు ఒడంబడికలతో తృప్తిపడరు. వారి విప్లవ పురోగమనాన్ని ఏవిఘాత శక్తులూ అడ్డజాలవు. రాజీ తతంగం వారిని మోసపుచ్చజాలదు.

యుద్ధోన్మాదాన్ని అరికట్టండి

మూడో ప్రపంచయుద్ధం అని అప్పుడే యుద్ధోన్మాదులు అరుస్తున్నారు. అమిరికన్ సామ్రాజ్యవాదులు తమ ఇనప పాదాలక్రింద ప్రపంచాన్ని నొక్కి-పెట్టాలని ప్లానులు తయారు చేసి అమలుపర్చ ప్రయత్నిస్తున్నారు. ఈ విషయాల్ని విపులంగా ప్రపంచ ప్రఖ్యాత మార్క్సిస్టు తత్వవేత్త శ్రీ రజనీపామీదత్తు ఈ వ్యాసంలో చర్చించారు. ఈ పరిస్థితులలో ఇండియా ఎటు? అన్నది నిర్ణయించక తటస్థవిధానంతో ఇండియా ప్రభుత్వం, ఆంగ్లో అమిరికన్ సామ్రాజ్యవాద యుద్ధోన్మాదుల కూటమిలోకి దారి తీస్తోంది. ఇండియా ఎటు? అని ప్రజలు నిర్ణయించుకోటానికి ఈ వ్యాసం ఎక్కువగా తోడ్పడుతుంది.

ఇప్పటికే యుద్ధోన్మాదుల యుద్ధ ప్రారంభ ప్రయత్నాలు ఉన్నతస్థాయికి వచ్చాయి. దాంతో ఈరోజు ప్రపంచ పరిస్థితుల స్వభావంలో స్పష్టమైన మార్పులు కలిగాయి.

మార్చి 17, న బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియం, హాలెండు, లగ్జెంబర్గు దేశాలతో కూడిన పశ్చిమరాజ్యాల సైనికసంధి అమెరికావారి అజమాయిషీక్రింద ఆ రాజ్యాల సైన్యాలు ఉండేలా, జరిగింది. ఈ సంధి జరిగిన వెంటనే మాంట్‌గోమరీ (బ్రిటిష్ సైనికాధికారి—సం॥) సైనికస్థావరాల పరిశీలనార్థం బెల్జియం - బెర్లిన్ టూరుచేయడం జరిగింది.

ఏప్రిల్ 3, న మార్షల్ ప్రణాళిక ప్రెసిడెంట్ ట్రూమన్‌చే అంగీకరింపబడింది. అమెరికన్ మంత్రులు యూరప్‌లో ముందుగా దెబ్బదీయుటకు కావలసిన ముఖ్య సైనిక కేంద్రాలు ఏర్పరచాలని ఆజ్ఞలివ్వటంతో ఈ మార్షల్ ప్రణాళిక యొక్క ముఖ్యోద్దేశ్యం బహిరంగపడింది. అదే సమయంలో ప్రెసిడెంటు ట్రూమన్ నిర్బంధ సైనిక శిక్షణ నియ్యాలి అనే నినాదంతో సైనిక వ్యయాన్ని 11 నుంచి 14 మిలియన్ల డాలర్లకు పెంచాడు.

ట్రీస్టీ శాంతి సంధిని భగ్నం చేయడం, జర్మనీ విభజన సమస్యపైన, బెర్లిన్ ఆక్రమిత ప్రాంత పరిపాలనపైన అగ్రరాజ్యాల మధ్యవైరుధ్యాలు ఎక్కువవడం సంభవించాయి. జెకోస్లోవేకియా ప్రజాతంత్ర ప్రభుత్వంపై జరిగిన దుష్ప్రచారాన్ని మించి ఇటలీ ఎన్నికలలో ప్రజలను నిర్బంధించడం పత్తిడిచేయడంజరిగింది. కమ్యూనిజానికి, అతివాదవర్గాలకి వ్యతిరేకంగా చేస్తున్న దాడి ఇండియాబర్మాలలో కమ్యూనిస్టుపార్టీపైన అతివాదశక్తులపైన ఉపయోగిస్తున్న నిర్బంధ విధానంపుజువు చేస్తోంది.

బహిరంగ యుద్ధోపన్యాసాలు

సోవియట్ రష్యాని, శాంతిని కోరే ఇతర దేశాలను శత్రువులుగా చిత్రించి, బ్రిటిష్ అమెరికన్ మంత్రులు, బహిరంగ యుద్ధోపన్యాసాలు చేస్తున్నారు. శాంతి సమయంలో ఉండాల్సిన సంబంధాలను మించి ఈ ఉపన్యాసాలు జరుగుతున్నాయి. బ్రిటిష్ అమెరికన్ పరిపాలకులు ఘాటుగా చేసే ఈ ఉపన్యాసాలకు, ఈ యుద్ధ ప్రయత్నాలకు కారణం ఏమిటి? అనేక కారణాలు మనకు కన్పిస్తాయి.

మొదటిది: పన్నెండు మాసాలకి పూర్వం ట్రూమన్ ప్రణాళిక తయారు చేసిన తర్వాత ఆంగ్లో అమెరికన్ దురాక్రమణ విధానం గ్రీసు పాలెస్టయిను జెకోస్లోవేకియాలలో అనేక పరాజయాలు పొందింది. అందువల్లనే దురాక్రమణదారులు భయకంపితులై త్వరత్వరగా వారి యుద్ధోన్మాద ప్రణాళికలను అమలుపర్చే ప్రయత్నాలు చేస్తున్నారు.

రెండోది: అమిరికాలో రోజురోజుకీ విషమిస్తున్న ఆర్థిక మాద్యంవలన సందిగ్ధ ఆర్థిక పరిస్థితుల వలన బ్రిటన్‌లో యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళికలలోని బూటకత్వం వలన ఈ రెండు ప్రభుత్వాలు ఈ దివాళాకోరు పంథాలకు దిగుతున్నాయి.

ఆర్థిక సంక్షోభ భయం

అమెరికాలో క్రిందటి సంవత్సరం ధరల తగ్గుదల ప్రారంభమవటంతో మార్షల్ ప్రణాళిక తయారు చేయబడింది. అలాగే ఈ సంవత్సర ప్రారంభంలో ధరలు ఇంకా తగ్గటంతో ఆ ప్రణాళికను ఆఘమేఘాలపై పర్చ పూనుకోటం జరిగింది. ఈ రోజుకి అమిరికా లెక్కల ప్రకారం ఇప్పటికే 70 లక్షలమంది ఉన్నారు.

ఈ ఆర్థిక దుస్థితి నుంచి రాబోయే ఆర్థిక సంక్షోభం నుంచి తాత్కాలికంగానైనా బ్రతికి బయటపడాలని ప్రస్తుతం యుద్ధకాల ఆర్థికవిధానం అమలు పర్చటమే

గతిగా భావించి యు...
అమితంగా వ్యయం చేస్తు...

మూడవది: కవ...
పురోగమనంతో, జెకో...
లగు తూర్పుయూరప్ ర...
జర్మనీలోను (ఐక్య...
People's Congress)...
(ప్రజాసంఘటన – The...
ratic Front) ప్రపంచ...
సామ్యవర్గాల, అభివృ...
వ్యతిరేకులకు,యుద్ధోన...
వృద్ధిని ఎలా ఆపాలో...
తమ్ముర క్షించుకోటానికి...
మార్గంలేదని నిర్ణయానికి...

అందువల్ల, ఈ యు...
సామ్రాజ్యవాద వర్గాల...
బలహీనతను వారిలో...
రిక్త మనస్తత్వాలను, వా...
తున్నాయి.

అయితే యుద్ధ ప్రవ...
మన అంచనా ఏమిటి?...
ఏస్థితిలో ఉంది? సర్వసా...
టటువంటి "యుద్ధంవ...
ప్రశ్నకు మనసమాధానం...

II. యుద్ధ...

అ౦...

● రష్యాలో యు...
అభిప్రాయం చాలా...



ద్ధ(ప్రయత్నాలకు
న్నరు
ాన్యనిజంయొక్క
్గోవేకియా మొద
ాజ్యాలలోనే కాక
పజాసంఘటన -
్టలీలోను (ఐక్య
'opular democ
న్లోనూ ప్రజా
సోషలిజం
ులు ఈపురోభి
ామీ పాలుపోక
యుద్ధంతప్పనులో
వచ్చారు.
ద్ధోన్మాదచర్యలు
లాన్ని కాక వారి
ారికే ఉన్న వ్యతి
భయాన్ని చాటు

కనుపిస్తోంది ఇదే కొన్ని అతివాదవర్గాలలో కూడ ప్రాకింది. తటస్థతనుంచి, నిరాశా నిస్పృహల నుంచి, ఈ దృక్పథంవస్తోంది

● యుద్ధప్రమాదం, ఈ యుద్ధోపన్యాసాలు, యుద్ధప్రయత్నాలు, అన్నీ ఉట్టి వాగాడంబరమేనని నరాల బలహీనతవల్ల వాగే వాగుడనీ, ఇదంతా ప్రపంచాన్ని భయపెట్టేందుకు చేసే బ్లఫ్-అనే దృక్పథం, యుద్ధవ్యతిరేక ప్రజాందోళన లేకుండానే యుద్ధం రాదు, ఆగిపోతుంది అనే యీ దృక్పథం, తటస్థతావిధానంనుంచి ఉత్పన్నమవుతున్న యింకొక ప్రమాదకరమైన పంథా.

స్టాలిన్ అభిప్రాయం

స్టాలిన్ 1946 సం॥ చివరి భాగంలో వెర్తు, ఇలియట్ రూజువెల్టులకు వెంట నే

"మనం, శాంతి ఎల్లకాలం ఉంటుంది అనే నమ్మకంతో పని చేయాలి. కాని రేపే యుద్ధం ప్రారంభ మయినా తట్టుకునేలా మనం సన్నద్ధులమయి ఉండాలి మనం దూరదృష్టితో అప్రమత్తులై ఉండకపోతే యుద్ధప్రమాదం తప్పకపోవచ్చు" అనిటిటో చెప్పాడు

తొమ్మిది దేశాల కమ్యూనిస్టుపార్టీల మహాసభలో.

"సామ్రాజ్యవాదుల యుద్ధం తీసుకరావాలనే కోరికనూ, నిజంగా యుద్ధ ప్రారంభానికీ మధ్య చాలాకాలం ఉంది ప్రపంచ ప్రజలు యుద్ధాన్ని కోరడంలేదు శాంతికోసం ప్రయత్నించే శక్తుల బలం

చుకోనేందుకు మార్షల్ ప్రణాళికను అమలు పర్చడం ప్రస్తుత యుద్ధ ప్రేరేపితుల స్వభావాలలో ముఖ్యమైనవి

కాని యుద్ధ ప్రేరేపితుల స్వభావాలు తూర్పు యూరప్ పశ్చిమయూరప్‌లలో వివిధ రకాలుగా ఉన్నాయనేవి స్పష్టంగా కనిపిస్తాయి

సోవియట్ రష్యా, తూర్పుయూరప్ ప్రజాస్వామిక దేశాలలో ఈ యుద్ధ ప్రేరేపితులను ప్రజలలో బట్టబయలు చేసి శాంతికోసం దేశ పునర్నిర్మాణంకోసం ముందంజ వేయటం వారి ప్రథమ కర్తవ్యం జెకోస్లోవేకియా ప్రధాని గోట్వాల్డ్, ప్రజలు శాంతిని రక్షించగలరని తనకు నమ్మకమున్నదని స్టేట్‌మెంట్ ఇవ్వటం జరిగింది కాని దీనినే ఏవిధమైన మార్పులేకుండా ప్రతి దేశానికి అన్వయించటం అనిసత్యమవుతుంది కాని సరియైన పంథా కాదు.

పశ్చిమ యూరప్ దేశాల కర్తవ్యం

శాంతి సమరం సాగించండి

ాన్ని గురించి
యుద్ధప్రమాదం
ారణంగా అడిగే
ుందా ?" అనే
ఏమిటి?

ాదపు

సా
'తప్పదు' అనే
గా ప్రజలలో



యుద్ధప్రమాదం లేదని ఇచ్చిన ఇంటర్వ్యూలో ఎంత స్పష్టంగా చెప్పినప్పటికీ, వాటికి విపరీతార్థాలు కల్పించి ప్రచారంలోకి తీసుకురావడంతో నిజానిజాలు తెలియక అనేకమంది సందిగ్ధస్థలో పడ్డారు.

సామ్రాజ్యవాదుల ఇష్టానిష్టాల ననుసరించి కాక "ప్రజలు యుద్ధాలు చేయటానికి వ్యతిరేకంగా ఉన్నారు కనుక" భవిష్యత్తులో త్వరలోనే యుద్ధ ప్రమాదంలేదని స్టాలిన్ ఇంటర్వ్యూలో స్పష్టంగా చెప్పాడు అంటే ప్రపంచరాజకీయాలలో ప్రజాస్వామ్యశక్తుల పాత్రపైన యుద్ధప్రమాదం ఆధారపడి ఉంటుంది. ఇది రెండు సంవత్సరాల క్రితం విషయం.

1947 మార్చిలో ట్రూమన్ ప్రణాళిక కొత్త దురాక్రమణ విధానానికి ప్రారంభోత్సవం చేసింది 1947 సెప్టెంబరులో

ఎంత ఉందంటే, ఈ రోజు ఆ శక్తులు గట్టిగా నిలబడి శాంతికోసం కృషిచేస్తే దురాక్రమణదారుల ప్లానులు ప్రణాళికలు భగ్నం కాకమానవు"

అని, జడనోవు, యుద్ధప్రమాదాన్ని గురించి చెప్పాడు.

'యుద్ధం వస్తుందా ?' అనే ప్రశ్నకు సమాధానం, శాంతికోసం ఇంకొక ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా, పురోగామిశక్తుల అభ్యుదయ వర్గాల ఐక్య కృషిపై, ప్రజా సమీకరణపై ఆధారపడి ఉంటుంది

1948 లో ఈ యుద్ధోన్మాదుల కృషి మరింత హెచ్చుగా జరుగుతోంది యీ పరిస్థితులలో ఇదివరకుకన్న ఎన్నోరెట్లు ఎక్కువగా శాంతికోసం ప్రజలను సమీకరించవలసిన అవసరం ఎంతో ఉంది

దురాక్రమణదారులు వారి కోరికలను ఈడేర్చుకొనేందుకు సోవియటు రష్యా తూర్పుయూరప్ ప్రజాస్వామిక ప్రభుత్వాలపై వత్తిడి తీసుకరావడం సైనిక బలగాన్ని చూపి అమెరికా సామ్రాజ్య తృష్ణను తీర్చుకోవడం ప్రజల ఆర్థిక సౌష్టవం పై దెబ్బతీసేందుకు తమ్ము రక్షిం

అమెరికా సామ్రాజ్యవాదులచే ముఖ్య సైనిక స్థావరాలుగా ఎంచుకోబడ్డ పశ్చిమ యూరప్ దేశాలలో యుద్ధ ప్రమాదాన్ని దురాక్రమణ దారుల జోహుకుందారుల చర్యలను తగ్గించి చెప్పటం ప్రమాదమైన పని. మనంచెయ్యదగ్గది కాదు మన కర్తవ్యం దురాక్రమణ దారుల ప్లానులను, ప్రణాళికలను ప్రజలలో బట్టబయలుచెయ్యటమే కాకుండా వాటిని భగ్నపర్చేందుకు కృషి చెయ్యాలి

మొదటి ప్రపంచయుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం ముందరి పరిస్థితులకు ఈరోజు పరిస్థితులకు ఎంతో అంతర్యముంది 1914 కు పూర్వం రెండు సామ్రాజ్యవాద కూటాలు వాటి స్వలాభంకోసం యుద్ధ ప్రయత్నాలు చేశాయి ప్రపంచ సోషలిస్టు శక్తుల కర్తవ్యం రెండు సామ్రాజ్యవాద కూటాలకి వ్యతిరేకంగా పోరాటం జరపటం అయింది.

1939 పూర్వం ఫాసిస్టు శక్తులు దురాక్రమణకు దిగితే పశ్చిమ సామ్రాజ్యవాద వర్గాలు శాంతిపేరిట తమదుర్నీతిని కప్పిపెట్టి ప్రజల్ని బలిపెట్టేందుకు తయా

(మిగతా ప్రక్కపేజీలో)

ఒక్కటే యుద్ధకూటమి

రయాయి అటువంటి పరిస్థితులలో పురోగామి శక్తులన్నీ కలసి ప్రజాఐక్యతతో ఫాసిస్టు దురాక్రమణను ఎదుర్కోవలసిన అవసరంవచ్చింది అదే ప్రపంచసోషలిష్టుశక్తుల కర్తవ్యంఅప్పుడు

ఈరోజున ఉన్నదల్లా ఒక్కటే యుద్ధ కూటమి ఒకే లక్ష్యంతోటి యుద్ధోన్మాదులు కృషిచేస్తున్నారు. సామ్రాజ్యవాదులు ఇంకా శాంతి పేరిటవారి దుర్నీతిని కప్పిపుచ్చుకోజాలరు కనకనే, ప్రజలపై బహిరంగంగానే యుద్ధానికి తయారవుతున్నారు.

ఈపరిస్థితులలో శాంతినినాదంఇదివరకెప్పుడూ లేనంతగా ప్రాముఖ్యత వహించింది శాంతి కావాలనికోరే ప్రతిఒక్కరినీ ఐక్యపర్చవలసిన అవసరం ఎంతోవుంది ప్రపంచయుద్ధం రాకూడదని, శాంతి నభిలషించి నప్పటికీ ఏమీపాలుపోక ఊగిసలాడే శక్తులను ముందు మెట్టుగా యుద్ధ వ్యతిరేకశక్తులతో ఐక్యపర్చాలి ఈలోపునే వారిలోవున్న శాంతికోరికను పెంపొందింపజేసి రాజకీయంగా యుద్ధ ప్రమాదం తెస్తున్న దెవరు? వారినెట్లా ఎదుర్కోవాలి? అన్న సమస్యలను బాగా తెలుసుకునేటట్లు చేయాలి

శాంతికోసం ప్రచారం

పై దృక్పథంతో చూసినట్లయితే ఈక్రింది విషయాలు స్పష్టంగా కనిపిస్తాయి

1. ఊగిసలాట, తడబాటులు లేకుండా వెంటనే శాంతికోసం ప్రజాసమీకరణ చేయాలి ఈ సమీకరణ యుద్ధోన్మాదులకు సహాయకారిగాకాని, ప్రజలలో యుద్ధభయం వల్ల నిస్త్రాణకలిగేలాకాని ఉండకూడదు. పైపెచ్చు, కార్మికశక్తిలో ధైర్యస్థయిర్యాలు ఎక్కువచేసి, శాంతిమయ ప్రపంచాన్ని సాధించగలమనే నమ్మకంతో ఉన్నశక్తి-నంతటినీ కేంద్రీకరించి శాంతిని రక్షించేందుకు పూనుకునేలా చెయాలి

2 వచ్చే యుద్ధం ఎలాంటిదో అందరికీ విస్పష్టంగా తెలిసేలా చేయాలి. వచ్చే యుద్ధం శాంతికాములు మధ్యవర్తిత్వం వహించేందుకు రెండు యుద్ధోన్మాదకూటాలమధ్య కాదు బ్రిటన్ బయటఉండి నలిగిపోయేందుకు - కాకపోతే - శాంతినికోరే దేశంలా అమెరికన్ - సోవియట్ లమధ్య మధ్యవర్తిత్వము వహించేందుకు, వచ్చేయుద్ధం అమెరికన్ - సోవియట్ లమధ్య యుద్ధంకాదు

ఇప్పుడున్నది ఒకే ఒక యుద్ధ కూటమి అదే ఆంగ్లో-అమెరికన్ కూటమి ఆకూటమిలో అమెరికన్ సామ్రాజ్య వాదులదే పై చెయ్యి. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు అమెరికన్ సామ్రాజ్య వాదులకు చిట్టితమ్ముడుగా పని చేస్తున్నారు ఈసమయంలోనే అమెరికన్ సామ్రాజ్య వాదపు పులినోటిలో బ్రిటన్ కూడ నలిగి నలిగి బలహీనత చెందుతుంది

కాక యుద్ధ ప్రమాద వ్యతిరేక పోరాటమంటే దురాక్రమణ దారులగు ఆంగ్లో-అమెరికన్ సామ్రాజ్యవాదుల యుద్ధతంత్ర ప్రణాళికలనుభగ్నమొనర్చటమే

3 బ్రిటన్ కు ఈ యుద్ధోన్మాద పంథా అంటే ఏమిటో అనే విషయాన్ని మనం నొక్కివక్కాణించాలి యుద్ధంలోసోషలిష్టు యూరప్ కు వ్యతిరేకంగా విమాన వాహకనౌక అనీ యాటం బాంబుల స్థావరం అనీ, ఏమో పరి పరి విధాల దురాక్రమణ దారుల ముందు శ్రేణిలో బ్రిటన్ కు పాత్రను, అమెరికా ప్రభుత్వవ్యవహర్తలు నిర్ణయించారు. కొత్తప్రపంచ యుద్ధమంటే బ్రిటన్ కు సర్వనాశనమే

ప్రభుత్వపు ప్రస్తుత యుద్ధోన్మాద పంథా బ్రిటన్ లోని మానవ శ్రమశక్తిని, జాతి సంపదను ప్రపంచమందంతటా సామ్రాజ్యవాద సాహస కృత్యాలకు ఉపయోగిస్తోంది. ఇదే బడ్జెటు లోటులకు (బడ్జెటులో మూడవవంతు యుద్ధ వ్యయం క్రింద ప్రత్యేకించబడింది) కార్మికవర్గంచే బలవంతంగాత్యాగాలుచేయించడానికి ఆర్థిక సౌష్టవాన్ని తిరిగి పునర్నిర్మించటానికి ముఖ్యమైన అవరోధం ఈ పంథాయే.

4 ఈవిధంగా, శాంతికోసం పోరాటం, కనీస జీవితభృతికోసం జరిగే పోరాటం మనం కలిపి నడుపుతాం. ఉన్న సమస్యఅల్లా ఆహారమూ లేక తుపాకులా-జీవన్మరణ సమస్య ఇది. దేశపునర్నిర్మాణానికి కాక ఆంగ్లో అమెరికన్ యుద్ధకూటమి యొక్క సోవియట్ రష్యా వ్యతిరేక చర్యలకు, సర్వనాశనం తెచ్చే ప్రమాద భరితమైన యుద్ధోన్మాద పంథాకు, గాను ప్రజలపై మోయరాని భారాన్ని వేసి బలవంతంగా నెత్తిన రుద్దిన త్యాగాల్ని ఉపయోగ పెడుతున్నారు ఈ అభివృద్ధి నిరోధక పంథాయే వాణిజ్య పరిస్థితుల కొలుకోకుండా చేస్తున్నది

ఆయుధ విసర్జన

5 మనం వెంటనే ఆయుధ విసర్జనకు ఆయుధ తగ్గింపుకు, యాటంబాంబు ఉపయోగాన్ని నిషేధించేందుకు, తగు చర్యలను తీసుకునేటట్లు చేయాలి. ఇవి అమలు పర్చేందుకు సోవియట్ రష్యా చేసిన సూచనలను విరివిగా ప్రచారంలోకి తీసుక రావాలి మిత్రరాజ్య సమితిని భగ్నం చేసేందుకు యాటంబాంబు ఉపయోగించాలనీ ప్రపంచమందంతటా అమెరికన్ నియంతృత్వంస్థాపించాలని, చూస్తున్నటువంటి అమెరికన్ సామ్రాజ్యవాదుల సూచనల నిజ స్వరూపాన్ని బట్ట బయలు చేయాలి

ప్రభుత్వాల యుద్ధోన్మాద పంథాలకు అభివృద్ధి నిరోధక శక్తులకు వ్యతిరేకంగా సంపూర్ణ విజయం సాగించాలంటే బ్రిటన్ అమెరికాలలో ప్రభుత్వంలో మార్పుఎంత అవసరమో శాంతికాముకులు ప్రభుత్వాన్ని నడపటం ఎంత అవసరమో, మనం చూపాలి.

ప్రపంచ క్లిష్టపరిస్థితులకు ఔషధంగా స్మట్సు (దక్షిణాఫ్రికాలో భారతీయులపై మాలపల్లి చట్టం చేసిన ‘మహానుభావుడు-సం)

(తరువాయి 14 వ పేజీలో)

లాఠీలకు కళ్ళు లేవు

కమ్యూనిస్టులెవరో వున్నారను అనుమానంపై ది 9-6-48 తేదీ వుదయం షుమారు 7 గంటలకు షుమారు 150 మంది రిజర్వుతో D. S. P., బెజవాడ పోలీసు ఇనస్పెక్టరు శ్రీరామచంద్రమూర్తి, హనుమాన్ జంక్షన్ కాంగ్రెసువాదియైన ఆలపాటి లక్ష్మయ్య గారలు వచ్చి గ్రామ కాంగ్రెసు ప్రెసిడెంటు గారిని, గ్రామ మున్సబును వెంట తీసుకొని గ్రామంపై దాడీ చేసినారు.

కాకులపాడు గ్రామ కాంగ్రెసువర్కరు అయిన గొట్టిపాటి పూర్ణచంద్రరావుగారు వారి మామగారియింటివద్దవుంటుండగా వారినీ, మొవ్వ బస్వారావు, మొవ్వ నారాయణరావు అను రైతులను, ఆరికపూరి కోటేశ్వరరావు అను స్కూలుమాష్టరుగారినీ, కోలవెంటి జర్మియ్య, కోలవెంటి మార్కు అను హరిజనులనూ, పూర్ణచంద్రరావుగారు నేను కాంగ్రెసు వర్కరునని చెప్పినను, మిగతావారు మాకు యే సంబంధము లేదని చెప్పినను వారినందరిని బూట్లతో తన్ని లాఠీలతో తీవ్రమైన దెబ్బలు కొట్టుటచే చాలా బాధపడుచున్నారు. కాజ పెద శ్రీరాములుగారను కాంగ్రెసువాది యింటిలో జొరబడి రు 51 లు దోచుకొని నెయ్యి త్రాగి పారబోసి వారి కుమారుని తీవ్రమైన దెబ్బలు, కొట్టినారు. మొవ్వ తిరుపతయ్య అను రైతు ఆ రోజున యితర గ్రామం వెళ్ళినారు. ఆయన ఇంటిలో జొరబడి రు 850 లు రొఖ్ఖము దోచుకొని పచ్చడికుండలు, నేతికుండలు, గాజు సామానులు పగులగొట్టి స్త్రీలను దుర్భాషలాడినారు. అరవపల్లి కోటయ్య అను రైతు యింటిలోని రెండు కుట్టుమిషన్లు విరుగగొట్టి, సైకిలును కూడా విరుగద్రొక్కినారు. ముగ్గురు రైతుల యిండ్లలో పచ్చడికుండలు పగులగొట్టి నేయి త్రాగి పారబోసినారు. ఆ గ్రామ రహదారిని వెళ్ళుచున్న యితర గ్రామపు ఒక స్త్రీ ఆమె కుమారునివద్ద అయిదురూపాయిలు తీసుకొని వదలినారు. హరిజనపేట స్కూలుపంతులును పిలిపించి ఆయనను మరల వచ్చునప్పటికి యింటింటికి కాంగ్రెసు జెండాలు కట్టనిచ్చో నీ వీపు వాళ్ళ వీపులు పగులగొట్టెదమని చెప్పినారు. మొట్టమొదట కొట్టి అరెస్టుచేసిన పూర్ణచంద్రరావు మొదలగువారిని తీసుకొని వెళ్ళుచుండగా గ్రామ కాంగ్రెసు ప్రెసిడెంటు గారు మన కాంగ్రెసువారినే యిట్లుచేయుట తగదని హెచ్చరించగా వదలిపెట్టి వెళ్ళినారు. యివి అన్నియు గ్రామ కాంగ్రెసు ప్రెసిడెంటు గారి యెదుటనే జరిగినవి. ఈకృత్యములన్నియు నైజాం రజాకార్ల కృత్యములను మరపించుచున్నవని ప్రజలు చాలా భయభ్రాంతులై పనులను వదలి పారిపోవుచున్నారు.

10—6—48

గుంటూరులో కార్మిక నాయకులు, బ్రహ్మానందరావు, లక్ష్మణరావు, తిరుపతయ్యగార్లను మరి 4 గురు కార్మికులను అరెస్టుచేశారు.

14-6-48.

* * *

దివితాలూకా

దివితాలూకా మంగళాపురం పొట్టిమిట్ట గ్రామాలను 26 వ తేదీన పోలీసులు సోదా చేశారు. 7 గురు స్త్రీలను మరికొంతమంది పురుషులను అరెస్టుచేశారు. చంద్ర రామలింగయ్యగారి భార్యను భర్తజాడ చెప్పమని నిర్బంధించారు. తెలియదని చెప్పగా ఇనుప భోషాణం తెరువబోయారు. ఆమె అడ్డు పడగా అరెస్టుచేశారు. ఆమె తల్లిని లాఠీతో చెయ్యిపైన కొట్టారు. పొట్టిమిట్టలో స్త్రీలను గుంజిళ్లు తీయించారు. నానాదుర్భాషలాడటమే గాక, మజ్జిగ, పాలు త్రాగారు. కుండలు పగలకొట్టారు. బియ్యం, పెసలు, మామిడికాయ పచ్చడి రాశిపోసి కలిపి "మీకుపని లేదు విడదీసుకోండి" అని నానా హంగామా చేసిపోయారు.

6-6-48

* * *

అరెస్టయిన స్త్రీలను చూడాలని చంద్ర సావిత్రీ దేవిగారు మంగళాపురం వెళ్తే ఆవిడను అరెస్టుచేశారు.

10-6-48

* * *

అధికారానికి చెవులు లేవు

ప్రజాశక్తి సంపాదకులు శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావుగారిని, సహాయ సంపాదకులు తుమ్మలవెంకట్రామయ్యగార్ని వారికితావిచ్చిన ఇంటివారిని - ఇద్దరు స్త్రీలతో సహా - అరెస్టు చేశారు. అరెస్టుసందర్భంలో చంద్రశేఖరరావుగారిని బూటుకాలితో గుండెలపై తన్నినట్లు తెలుస్తోంది. మిగతా అందరినీకూడా దారుణంగా కొట్టారట. 14 వ తేదీన చంద్రశేఖరరావుగార్ని, వెంకట్రామయ్యగార్ని ఇంకా దాదాపు 25 మంది చేతులకు సంకెలలు తగిలించి కొట్టూ, దాదాపు 60 మందిదాక ఎమ్. ఎస్. పి, 5 గం. రైలులో రాజమండ్రి తీసుకెళ్లారు. స్టేషన్ ప్లాటుఫారంమీదఉన్న ప్రజ ఖైదీలెవరని చూస్తోంటే, ప్రజలనికూడా అడపాతడపాకొట్టూ త్రోసివేశారు. చంద్రశేఖరరావుగార్ని చూసినజనులు ఆయననుంచో లేనంత బలహీనస్థితిలో ఉన్నారనీ చెప్పుచున్నారు.

15-6-48

* * *

ముళ్ళఅయినంపూడి దగ్గర రెండు బియ్యపు ఫాక్టరీలు ఉన్నాయి. ఒకటి కాంగ్రెసు వారిదని రెండోదానిలో కమ్యూనిస్టులు కూడా కలిసి ఉన్నారని వాడుక. కమ్యూనిస్టులదనే నెపంమీద రెండో ఫాక్టరీని సీలుచేసి మేనేజరును వర్కింగు పార్టనరును అరెస్టుచేసినట్లు- ఫాక్టరీ భాగస్వాములు ఇంపీరియల్ బ్యాంకు వారివద్ద దాదాపు లక్షరూపాయలు అప్పుకూడా తెచ్చి వ్యాపార రీత్యా నడుపుతున్న ఫాక్టరీని రాజకీయాల పేరిట సీలుచేయుట అన్యాయమని, సీలుతీసి వేయించమని కలెక్టరు వద్దకు వెళ్లినట్లు తెలుస్తోంది.

12-6-48

* * *

జిల్లా విద్యార్థి సంఘం ఆర్గనైజరు గుర్రం వెంకటరెడ్డిగారిని 8-6-48 న నందికుంటలో అరెస్టుచేసి డిటెన్యూగా తీసుకెళ్ళారు.

10-6-48

* * *

(10 వ పేజీ తరువాయి)

సూచించినట్లుగా గాని, యింకా కొందరు మనస్సందిగ్ధంలో పడి సూచించినట్లుగా గాని ప్రస్తుతం, స్టాలిన్, అట్లీ, ట్రూమన్‌ల సమావేశ సూచనపూర్వరం ఉన్న అంతర్జాతీయ సౌహార్ద్రితను ఆంగ్లో - అమెరికన్ యుద్ధ కూటమి దురాక్రమణ విధానం యిలాగే ఉన్నంత వరకు, ఎందుకూ కొరగాని పని.

మంచి ఫలితాలనిచ్చే అంతర్జాతీయ సమావేశం జరగటానికి వీలుకలిగేలా ముందుగా శాంతికోసం ప్రభుత్వాలలో మార్పుకోసం బ్రిటన్‌లోనూ, అమెరికాలోనూ, పోరాటాన్ని ముందుకు తీసుకు పోవటం మన కర్తవ్యం.

యుద్ధ వ్యతిరేక పోరాటమంటే రాబోవు ప్రపంచ యుద్ధ వ్యతిరేక పోరాట మొక్కటే కాదు. ఆంగ్లో—అమెరికన్‌ల అనవసర జోక్య ఫలితంగా గ్రీసులో, ఇండోనేషియాలో, ఇండోచైనాలో, ప్రస్తుతం నిర్మితమగుచున్న యుద్ధాలకు వ్యతిరేకంగా, ఆంగ్లో అమెరిన్ పంథాకల్ల ఇతరులసహాయములకల్ల, ఇంతవరకు నిలబెట్టబడిన ఫాసిస్టుల పరిపాలనకు వ్యతిరేకంగా స్పెయిన్ ప్రజాస్వామికానికి సహాయకారిగా పోరాడటమే యుద్ధ వ్యతిరేక పోరాటం.

ప్రత్యేక కర్తవ్యం

యుద్ధోన్మాద ఐక్యకూటమికి వ్యతిరేకంగా ప్రజాఐక్యతను నెలకొల్పవలసిన ప్రత్యేక భాధ్యత, పశ్చిమదేశాల కూటమియొక్క యుద్ధోన్మాద ఆశయాలను అరికట్టేందుకు అన్ని ప్రజాశక్తులను అందరికి అంగీకారయోగ్యమైన సామాన్యసూత్రాలపై ఐక్య పర్చాల్సిన ప్రత్యేక కర్తవ్యం, పశ్చిమదేశాల కూటమిగా ఏర్పాటు చేయబడ్డ పశ్చిమ దేశాలలోని ప్రజాసామ్య వాదులందరిపైన ఉంది.

శాంతికొరకు, అంతర్జాతీయంగా ప్రజాసమ్మేళనకు దారితీయు విధంగా పశ్చిమ యూరప్‌లోని అయిదుదేశాల కమ్యూనిస్టు పార్టీలు అటువంటి ఐక్యతకొరకు కృషి చేస్తాయి.

అభివృద్ధి నిరోధకత్వం ప్రస్తుతం కమ్యూనిస్టు పార్టీలపై దెబ్బతియ్యడానికి ప్రజలనుండి వారిని వేరుచేయుడానికి కృషిచేస్తోంది.

కమ్యూనిస్టుపార్టీ ఒక్కటే, ప్రజాకోరికగు 'శాంతి' కావాలని ఎలుగెత్తి చాటటం, దానికోసం పోరాడటం, దాన్ని సాధించుకునే మార్గాల్ని చూపడం చేస్తుంది కనుక, కనీస జీవనభృతికోసం ఏవిధంగా కృషిచేస్తుందో అదేవిధంగా శాంతికోసం జరిపే ప్రతి చర్యలోనూ కమ్యూనిస్టుపార్టీ కొత్తఉత్సాహంతో పాల్గొని ప్రజలతో ఇంకా దగ్గర సంబంధాలుకల్గి ఉంటుంది.

న్యూస్ & వ్యూస్ - 24-4-48.

విముక్త తెలంగాణా ఆశాజ్యోతి

(5 వ పేజీ తరువాయి)

"దున్నే వాడిదే భూమి!

"ఈనినాదాలఅర్థం విస్పష్టంఅయింతర్వాత ప్రజాశక్తులు విజృంభించాయి. ఇండియా పాకిస్థాన్ హైదరాబాద్ బ్రిటన్‌ల ముఖ్య పట్టణాల మధ్య ప్రయాణాలహోరు మిన్నంటిపోయింది.

"రజ్వీ, రజాకార్లు వదలిన మాటలుగాలిలో కలసిపోయాయి. హైద్రాబాద్ ప్రజలేనైపొయ్యారో వీర తెలంగాణా రైతు బిడ్డలేనైపొయ్యారో! శతాబ్దాలనుంచి పేరుకున్న భూస్వామిక విధానాన్ని పటాపంచలు చేసి విముక్త గ్రామాల్ని నెలకొల్పిన వీరు లేమయ్యారు? ఒక కొత్తఎమర్జెన్సీ, ఒకభావమూ— రెండూ కలిసి నిన్నటి శత్రువుల్ని యివ్వాల్టి మిత్రులిగా మార్చేసినాయి.

"తర్వాత...1948 ప్రారంభదినాల్లో ఒక ఆశాజ్యోతి వెలిగింది. ఒక గొప్ప వార్త విన బడింది. తెలంగాణాలో రెండువేల గ్రామాలు మేల్కొన్నాయి. నలభై లక్షలమంది ప్రజ నడుం కట్టింది. నైజాం నాజీ ప్రభుత్వాన్ని వూడబెరికింది. ప్రజా పంచాయితీలని నిర్మించుకుంది. ఇంతవరకూ ప్రజల నడుం విరగ్గొట్టిన లెవీలని, వెట్టిచాకిరీలనీ, శిస్తుల్నీ—ఇంతెందుకు ? నిన్నటివరకూ స్మశాన విహారం చేసిన దుష్టవిధానాలన్నిటినీ రూపుమాపాయి యీ పంచాయితీలు. ఇంతవరకూ గ్రామాల్లో పెత్తనం చేసిన అధికారవర్గం కంటికి కనపడకుండా చేశాయి యీపంచాయితీలు. వయోజనులందరూ కలిసి యెన్నుకుంటారు యీ పంచాయితీని. ప్రజా శత్రువుల్నీ విచారించేందుగ్గాను ప్రజలకోర్టు స్థాపించారు. ఒక నూతన ఆర్థిక విధానాన్ని, రాజకీయ చైతన్యాన్ని నెలకొల్పుతున్నారు. యీ నూతనవిధానాన్ని ఆంధ్రమహాసభ అధ్వర్యం క్రింద గ్రామ ప్రభుత్వాలు అమలు జరుపుతున్నాయి! ఇలాంటి తెలంగాణా విప్లవ పోరాటాలని 'కమ్యూనిస్టుల కుతంత్రాల'ని చెప్పి ప్రజల్ని మోసగించ జూస్తున్నారు కొంతమంది...

"నైజాం నాజీతో రాజీపడేందుకు ఇండియా ప్రభుత్వం ఇంత తహతహలాట్టం దేనికి ? తెలంగాణా అంటే ఏమిటో తెలిసకున్న తర్వాతనేనా ఇండియా ప్రభుత్వానికి యీ తహతహ పుట్టిందా ? తమ ప్రభుత్వంలోని రైతులుగూడా తెలంగాణా రైతుల అడుగుజాడల్లో నడుస్తారేమోననా ఇండియా ప్రభుత్వాధిపతుల భయం ? తెలంగాణా విప్లవశక్తుల్ని యెదురిస్తున్నారనేనా రజాకార్లంటే వున్న యీ అలక్ష్యం ? ఇండియా ప్రభుత్వ సానుభూతికి హక్కుదార్లెవరు ? నైజాం నవాబా ? హైద్రాబాద్ ప్రజలా ? ఇండియన్ యూనియన్‌లో చేరటంతో హైద్రాబాద్ సమస్య తీరపోతుందా ? ఈ నిరంకుశ నైజాం దారుణ నిర్బంధ విధానమూ పైశాచికవిహారమూ ఇంకెంతకాలం జరుగుతాయి యిట్లా విచ్చలవిడిగా ? కమ్యూనిస్టులంటే శాంతిని ఛేదించేవాళ్ళా ?

"'నేను భారతీయుడనని' అనుకునే ప్రతి వ్యక్తీ తనని తాను వైవిధంగా ప్రశ్నించుకోవాల్సిన అవసరముంది. అవసరం వచ్చింది. ఇండియా నాయకులు యీ తెలంగాణా గుణపాఠాన్ని జీర్ణించుకోగలగాలి. తెలంగాణా ప్రజల భవిష్యత్తు ఉజ్జ్వలమైంది!...

(4 వ పేజీ తరువాయి)

అతను పారిపోతాడేమో అనుకున్నాను నేను అతని ముఖంలో పాముకున్న పలచటి బొర్ర కళ్లు భయం పడిపోయాయి. అతని పెదవులు భయంతో వణికి పోయాయి చేతులు తిప్పి వెనక్కి కట్టుకుని భుజాలు రిక్కించి, రొమ్ము విరిచి, అసలున్న పొడుగు కంటే ఇంకో అంగుళమన్నర పెరిగినట్లుగా నిలువుగా నిలబడ్డాడా అబ్బాయి

అప్పుడు స్పష్టంగా, నెమ్మదిగా హాత్తుగా అందరికీ వినపడేట్టుగా—"మీకొక ట్రిక్ చూపించనా?" అన్నాడు

ఆత్మరక్షణకోసం అట్లా అంటున్నాడేమో ననుకున్నాను మొట్టమొదట చిన్న పిల్లలందరూ యేదో వింత జరగబోతోందని వెనక్కి నక్కి తగ్గారు పెద్ద పిల్లలందరూ అనుమానంగానూ, అపనమ్మకంలోనూ అట్లాగే చూస్తూ, నిలబడ్డారు.

చిన్న పిల్లలందరూ "కానీ! చూపించు!! అని తేలిగ్గా అనేశారు

ఆ కుర్రవాడిలో యేదో అంతం వెల్లివిరిసి నట్లయ్యింది. కాస్త ప్రక్కగా తప్పుకుని ఆ పలచటి చిన్న శరీరాన్ని వెనక్కి వంచి చేతి వ్రేళ్ళతో భూమిని తాకి కాళ్లువిదిలించి ఒక్కసారి తలక్రిందులుగా చేతులుమీద నిలబడ్డాడు నిలబడి—"హైకి!" అని కేకేశాడు

తరువాత మంటలమధ్యనున్న మనిషిలాగా మెలికలు తిరుగుతూ కాళ్లు చేతులూ వూపుతూ కదిలించుతూ గిర్రున తిరిగాడు బక్క-చిక్కిన పచ్చని శరీరమూ పొడుచుకువచ్చే గూళ్లూ, మోకాళ్లూ, మోచేతులూ చిరిగిన గుడ్డల్లోంచి బయటికి చూస్తున్నాయి ఇంకా ఒకటిరెండు సార్లు అటూయిటూ వంచితే యీ బొమికలన్నీ ఫట్ మని విరిగి పడిపోతాయేమోనని పించింది అతని వంటినిండా చమట పోసింది. చొక్కా చమటతో తడిసి వీపుకు అతుక్కుయియింది ఒకొక్క ఫీటు అయిపోయింతర్వాత ఆ అబ్బాయి పిల్లల ముఖాల్లోకి చూసేవాడు జీవంలేని ఒక నవ్వు విసిరేవాడు ఆ నవ్వునుమాస్తే కొనితెచ్చి పెట్టుకున్నట్లు గుండెలు దేవేది కాంతిలేని అతని కళ్ళల్లో దైన్యం చీరలు విప్పేది పిల్లలందరూ 'అహా!' అని 'ఓహో!' అని అతన్ని శ్లాఘించారు చాలామంది అతన్ని అనుకరించటం మొదలుపెట్టారు. కొంతమంది అతను చేసిన పనులు చేయలేక పిల్లిమొగ్గలు కొట్టి దుమ్ములో పొర్లాడారు అసూయతోనూ, విజయగర్వంతోనూ తగిలిన దెబ్బల బాధ వల్లనూ కేకలూ, పెడబొబ్బలూ పెడుతున్నారు.

ఆ చిన్నబ్బాయి చేసేపనులన్నీ ఆపివేసి అరితేరిన కళాజీవిలా ఒక్కసారి పిల్లలందరి వైపూ విజయగర్వంతో చూశాడు పిల్లలందరూ గల్లంతుచేయటం మానేశారు ఆ చిన్నబ్బాయి చేయిచాచి—

"నాకేమన్నా యివ్వరూ" అని అడిగాడు అందరూ కుక్కిన పేనల్లా వూరుకున్నారు ఎవరో "డబ్బా?" అని అడిగాడు

"ఊఁ అన్నాడు చిన్నబ్బాయి,

"అహాఁ పర్వాలేదు !"

"డబ్బుకోసమైతే — మేమూ చేసేవాళ్లమే "

చిన్నవాబ్బాయి డబ్బు సంగతి యెత్తేప్పటికి పిల్లలందరికీ ఒక విధమైన అసంతృప్తీ అసహ్యమూ కలిగాయి నవ్వుతూనూ, కేసుతూనూ, లోపల్లోపల గొణుక్కుంటూనూ పొలాలవైపుకు సాగింది పిల్లలగుంపు అయినా వాళ్ళెవరిదగ్గరా యేమీ డబ్బులేదు నా దగ్గరమాత్రం యేడు కోపెక్కులున్నాయి దుమ్ము కొట్టుకున్న అతని అరచేతిలో రెండు నాణాలు పడేశాను మునివేళ్ళతో నా కాల్ని తాకుతూ, చక్కని చిరునవ్వు నవ్వుతూ "మేలు మరవలేను" అన్నాడు

అని వెనక్కి తిరిగి నడిచి వెళుతున్నాడు వీపుమీది చొక్కానిండా నల్లటి మరకలున్నాయి. చొక్కా గూళ్ళకి అతుక్కుపోయింది

"ఏయ్! ఆగు' అదేమిటి" అన్నా నేను

ఆ చిన్నబ్బాయి ఆగాడు వెనక్కి తిరిగాడు నావంక అప్యాయంగా చూస్తూ, ఇది వరకటిలాగానే ఒక చక్కని చిరునవ్వు విసిరి-

"ఆదా, వీపుమీదదా ? సంతలో ఇట్లాగే ట్రిక్కులు చూపించేటప్పుడు పడిపోయాను. మా నాన్న యింకా మంచం దిగలేదు నాకు ఫర్వాలేదులే నేను కోలుకున్నానులే" అని అన్నాడు

నేను వీపుమీద చొక్కా పైకిలేపి చూచాను ఎడంబుజం క్రిందనుంచి మొలత్రాడు క్రిందదాకా నల్లటి మచ్చ కనిపించింది ఇంకా గాయం యెండిపోయి నల్లగా పెట్టు కట్టింది ఇంతకుపూర్వం పనులు చేయటం మూలాన ఆ పెట్టంతా పగిలి అక్కడక్కడా చిరురక్తం పైకి వస్తోంది

"ఇప్పుడేమీ నొప్పిపెట్టదు ఇప్పుడు నొప్పిపెట్టటంలేదు అప్పుడప్పుడూ దురద పెడుతుంది" అన్నాడు

తరువాత ఒక వీరుడిలా నా కళ్ళల్లోకి ధైర్యంగా మెరిసే కళ్ళతో చూస్తూ—

"నేనింతకు పూర్వం చేసిందంతా నా కోసమే చేశాననుకుంటున్నావేమో. ఒట్టు!— నాకోసం కాదు నేనుచేసిందంతా మా నాన్న ఒక్క దమ్మిడీకూడా లేకు మాదగ్గిర అందులోనూ మా నాన్న తీవ్రంగా గాయపడ్డాడు అందుకనీ మరి పనిచేయకపోతే యెట్లాచెప్పు అందుట్లోనూ మేము యూదులం కూడాను మమ్మల్ని చూచే నవ్వుతారాయే అందరూ " అంటూ యేళ్లుపైబడ్డ మనిషిలా మాట్లాడాడు

ఇవన్నీ చాలా సామాన్యంగా జరిగే విషయాలు స్వల్పవిషయాలు కావూ? కాని— నా జీవితంలో గడ్డురోజుల్ని ఎదుర్కోవలసి వచ్చినప్పుడల్లా ఆ చిన్నబ్బాయి ధైర్యాన్ని కృతజ్ఞతా భావంతో గుర్తుకు తెచ్చుకుంటూండేవాడిని

నాతో నవ్వుతూ మాట్లాడి, ఒకసారి నమస్కారం చేసినట్లుగా తలవూపి, చరచరా నడిచి వెళ్ళిపోయాడు అతను వెళుతూంటే ప్రక్కనున్న యిళ్ళన్నీ శవాల్లా గాజుకళ్ళతో చూస్తూ వూరుకున్నాయి.

---

6 వ పేజీ తరువాయి

గ్రామంలో జెమీందగ్గరనుంచి 24 బస్తాలు తీసుకుని 800 ప్రజలకు పంచడం జరిగింది

మలబారు రైతులు వారి తిండికొరకు వారి మానవత్వం కొరకు పోరాడుతున్నారు. కాంగ్రెసు, సోషలిస్టులు, ప్రభుత్వం కమ్యూనిస్టుల పేరుతో, నిర్బంధవిధానంద్వారా మానవత్వాన్ని అణచలేరు లాఠీలు, తుపాకులు ఆకలికి ఆహారం కావు-ఆజ్యం. .

7-4-48 న పెద ఓగిరాలపై 60 మంది పోలీసులు దాడిజరిపి 62 మందిని కాంగ్రెసు కమ్యూనిష్టు విచక్షణలేకుండా లాఠీ చార్జీ చేసి 18 గురిని అరెష్టుచేశారు. 8 స్త్రీలను కూడా కొట్టి నానా దుర్భాషలాడి ఇళ్ళలో జొరబడి పాలు పెరుగు త్రాగారు కళ్ళం జంపారెడ్డి పంచాయితీ బోర్డు డెలిగేటు ప్రసిడెంటు, బ్రాంచి పోష్టుమాష్టరుయీర్వ కృష్ణారెడ్డి గార్లను కూడా లాఠీ చార్జీలో తీవ్రంగా కొట్టారు. అప్పిరెడ్డి గారింట్లో రు 2-8-0 పస్సను రావకోటయ్య గారింట్లో బ్యాంకు డబ్బు రు 25-0-0 లు తీసుకు పోయారు

* * *

అనిమోలలో ధాన్యసేకరణపేరుతో బీద రైతులను ధాన్యమిమ్మని బలవంత పెట్టగా, యువజనసంఘం కలుగచేసుకుని ప్రజలచే న్యాయమైన ధాన్యసేకరణ జరగాలని మహజర్లు పెట్టించగా, మరునాడు పోలీసులువచ్చి సేకరణ అధికారులకు మధ్యవర్తులుగా పనిచేసిన జె వెంకట్రామరెడ్డి మరి ఇద్దరిపై దొంగ కేసులు బనాయించారు. ఇదేమిటని అడగటానికి వెళ్ళిన యస్ సంగిరెడ్డిగారిని అరెష్టుచేసి తర్వాత జామీనుపై వదిలారు

* * *

తూర్పుగోదావరి జిల్లాలో 144 సెక్షన్

1 మే 19 వ తేదీని అమలాపురం తా॥ రైతుమహాసభ యేర్పాట్లు జరిగిపోయినవి రైతాంగం, వ్యవసాయకూలీలు విరివిగా సహాయము చేశారు కాని 18 వ తేదీ రాత్రి కొందరు పెత్తందార్ల, భూస్వాముల ప్రోత్సాహంతో ప్రభుత్వం 144 సెక్షన్ జారీచేసింది

ఆఫీసు మార్పు

ఉత్తర ప్రత్యుత్తరాలు, M O లు ఈక్రింది చిరునామాకు పంపాలి. బెజవాడ బ్రాంచిఆఫీసు ఇప్పుడు లేదని గమనించగోరుతాం

నవయుగ,
బ్రాడీపేట,
గుంటూరు.

అవీ-ఇవీ

2 రామచంద్రపురం తాలూకా పందలపాక దూదిమిల్లు కార్మికులు 14 మే 48 నుంచీ ప్రభుత్వం నిర్ణయించిన అవార్డు అమలు జరపాలని కోరుతూ సమ్మె ప్రారంభించారు ప్రభుత్వము తన అవార్డును అమలుజరిపించి, తిరస్కరించిన యజమానులను శిక్షించేబదులు వారి ప్రోత్సాహంతో 144 సెక్షన్ తాలూకా అంతా జారీ చేసింది. 144 చట్టం యిస్తూ కార్మికులు దూదిమిల్లును తగలపెట్టుకుంటారనీ వ్యవసాయకూలీలు భూములు లాక్కుంటారనీ తమకు తెలియవచ్చినట్లు ప్రకటించారు

రాజోలు తాలూకా, రాజమండ్రిటౌన్ లలో 144 సెక్షను యిదివరకే వుంది

(3 వ పేజీ తరువాయి)

నిష్టులు హింసను పురిగొల్పుతున్నారని మదరాసు ప్రభుత్వం ప్రకటనలు చేస్తోంది. వాస్తవమేమిటో మాకు తెలియదు. తమ రాజకీయ ప్రతిపక్షులను అణచివేస్తున్న ప్రభుత్వాధికారుల మాటలకు విలువ తక్కువ.

“ఏది ఎలా వున్నప్పటికీ కమ్యూనిష్టుల చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం అనుసరించుతున్న విధానం భవిష్యత్తులో కూడ “హింసాయుత చర్యలని ఆరోపించబడుతున్న”వాటిని తగ్గించజాలదు ఒక రాజకీయపార్టీ రహస్యంగా తప్ప పనిచేసే అవకాశం లేకుండా చేయడం, దాని పత్రికలన్నిటినీ అణచివేయడం వల్ల ఆపార్టీ తన శక్తినంతా వినియోగించి ఆత్మరక్షణ చేసికుంటుంది నిషేధాలను వుల్లంఘించి అయినా తన అస్తిత్వాన్ని కాపాడుకొనవలసివస్తుంది” (మే 22 - స్వతంత్ర)

వచ్చే సంచిక ఎప్పుడు- ★ ★ ఎన్ని పేజీలు?

కామ్రేడ్స్,

క్రిందటిసారి సంచికలో రు 1900/-బాకీ ఉన్నదని విన్నవించాం. క్రిందటి సంచిక బాకీలు 375/-దీనికి కలిసినాయి. మొత్తం బాకీ 2275-0-0 అయింది ఏజెంట్లు బాకీ తీర్చనిదే మరుసంచిక రావటం కష్టమని విన్నవించాం కొద్దిమంది ఏజంట్లు కార్యకర్తల సహాయంతో రు400/-మాత్రం వసూలు చేయగలిగాం. అంటే ఆఫీసులో పస్తులబాధ మాత్రం తప్పింది మరో సంచిక వేయటకు మాత్రం ఆస్కారం శూన్యం

కాని పరిస్థితులను బట్టి పత్రికావసరం ఎంతైనా ఉందని సంపాదకుల అభిప్రాయం ఆ కారణంగా ఈసారికి ఆఫీసులో ఉన్న సైపు మిషన్ అమ్మి అత్యవసరమయిన అప్పులు తీర్చి యీ సంచిక మీకు అందిస్తున్నాం! వచ్చేసంచిక ఎప్పుడు? ఎన్ని పేజీలు అనే సమస్యకు మాకింకేమీ పరిష్కార మార్గము గోచరించుట లేదు జూన్ 30 వ తేదీకి మరి 600/- మీరుపంపితే వెంటనే సంచిక వస్తుంది లేకపోతే?

— సంపాదకవర్గం

ఐక్యఉద్యమాన్ని నిర్మించండి

సాయరంగాలలో మార్పు లేదు. బ్లాకుమార్కెట్టు లంచగొండితనం పెరగటంతో ప్రజలలో అసహానం బయలుదేరింది. దీనిని పెట్టుబడిదారీ ప్రభుత్వం "కమ్యూనిస్టు పెనుభూతం" గా చిత్రించుతున్నది. పెట్టుబడిదారీ దోపిడీకి పూర్తిగా ప్రభుత్వం సహాయపడుతోంది.

ప్రజాస్వామిక శక్తులపై యుద్ధం

ఈ దోపిడికి అనుగుణ్యంగా ప్రజలపై దాడి ప్రారంభించడమైంది. బెంగాలు కమ్యూనిష్టు పార్టీ నిషేదించ బడింది. కమ్యూనిష్టుపార్టీ ప్రజాసంఘ ఆఫీసులపై దాడులు సాగించి అరెస్టులు సాగించుతున్నారు. ఆంధ్రదేశంలో మలబారులో గ్రామాలపై పెద్దపెట్టున దాడి సాగించి ప్రజలను హింసించుతున్నారు. వాక్ సభా పత్రికా స్వాతంత్ర్యాలు మంటకలిసి పోయాయి. ఆర్డినెన్సు పై ఆర్డినెన్సులను ప్రకటించి ప్రభుత్వం న్యాయస్థానాలను త్రోసి రాజన్నది. రాజకీయ ఖైదీలను హింసించటం సక్రమ వైద్యసహాయం లేకపోవటం, సామాన్య వసతులు తొలగించటం జరిగింది. తత్ఫలితంగా శ్రీ భరద్వాజ్, కులకర్ణి, కుప్పుస్వామి మొదలైన కమ్యూనిష్టు నాయకులు కాంగ్రెసు మంత్రివర్గ జైళ్ళలో "ఖూనీ" చేయబడ్డారు. అనేక వందలమంది నిరహార దీక్షబూనుచున్నారు. గ్రీసు స్పెయిన్ దేశాలలాగ అవలంబించుతున్న యీ ఫాసిష్టు పద్ధతులు ప్రభుత్వంయొక్క బలహీనతను ప్రదర్శించుచున్నవి.

విద్యార్థులపై నిర్బంధాలు

ఈ ఫాసిష్టు పద్ధతులకు అనేకమంది విద్యార్థి సోదరులు గురిఅయ్యారు. రాష్ట్రకార్యవర్గ సభ్యులు శ్రీ తల్లప్రగడ సత్యనారాయణ గారు డిటైన్ చేయబడ్డారు. గుంటూరుజిల్లా శ్రీ ఎ. వెంకట్రామయ్యగారు అరెస్టు చేయబడ్డారు. స్థానిక విద్యార్థినాయకులు శ్రీ పొన్నాడ సుబ్బారావు, యం. సుందర్రావు, భాస్కరరావు, లక్ష్మీనారాయుడు, మాదల వెంకటేశ్వరరావు, మొదలైనవారిని అరెస్టుచేసి కేసులు బనాయించ బడినాయి.

నిర్బంధాలు ఎవరికొరకు?

శాంతిరక్షణ ముసుగులో ప్రజా పీడకుల రక్షణకొరకు యీ నిర్బంధాలు అమలుపరుస్తున్నారు. దేశ ఆర్థిక జీవనాన్ని పెట్టుబడిదారులకు వదలిపెట్టి వారికొరకు యీనిర్బంధాలు ప్రయోగిస్తున్నారు. జమిందారీలు రక్షణకొరకు ప్రభుత్వం యీ అఘాయిత్యాలకు దిగింది. తెలంగాణా ప్రజాసమర సుత్తి దెబ్బలకు బద్దలవుతున్న నైజాం నవాబుతో రాజీలుచేసుకొని వ్యూడలు భూస్వామ్య విధానాల రక్షణకొరకు ఈ నిర్బంధాలు ప్రయోగించుతున్నారు. ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణానికి వ్యతిరేకంగా యీ నిర్బంధాలు వుపయోగించుతున్నారు. విద్యాసంస్థలలో అభివృద్ధి నిరోధకులైన సి. ఆర్. రెడ్డి వైప్సు కాజ వారికొరకు యీనిర్బంధాలు సాగిస్తున్నారు. ఆంగ్లో అమిరికన్ పెట్టుబడిదారుల రక్షణకొరకు ఈదాడులు సాగించబడుతున్నాయి.

ఈ దాడుల పర్యవసానం

ఈ దాడులు ప్రజాస్వామిక శక్తులను అణచుటకు గురిపెట్టబడినాయి. విద్యార్థులలోని సంఘటిత ప్రజాస్వామిక ఉద్యమంపై యీ దాడి సాగించ బడుతోంది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించుటకు ఈ నిరంకుశ ఆయుధం ఉపయోగించ బడుతోంది. బూటక స్వతంత్ర విద్యావిధానం అమలుపర్చేందుకు యీ దాడులు తీవ్రతరం చేయబడతాయి. సి. ఆర్, రెడ్డి వైప్సు కాజ మొదలైన నిరంకుశులకు ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో విద్యార్థులు బలిఅవుతుంటే నేడు ప్రభుత్వ నిరంకుశత్వానికి విద్యాలయాలనుంచి వందల సంఖ్యలో బలి అవబోతున్నారు. ఈ అంటు రోగం అప్పుడే బెజవాడ, కాకినాడ, ప్రిన్సు పాళ్ళకు తాకింది.

ఐక్యసంఘటన నిర్మించాలి

ఇట్టి నిర్బంధాలు త్రిప్పగొట్టగల అజేయమైనశక్తి భారత ప్రజలకు వుంది. విద్యార్థిలోకం సామ్రాజ్య వ్యతిరేక పోరాటాలు, ప్రజాస్వామ్యం కొరకు అనన్యత్యాగాలుచేసివిజయాలు సాధించింది. నూతన ప్రజాస్వామిక జీవనానికి పౌరసత్వహక్కులు కొరకు తిరిగి సంఘటితశక్తితో పోరాడాలి. పెట్టుబడిదారీ నాయకత్వం తోకలయిన విద్యార్థి కాంగ్రెసు నాయకత్వం ఐక్యతా విచ్ఛిన్నకరధోరణిలో పనిచేస్తున్నారు. విద్యార్థిలోకం వీరికి పనకాయ ప్రవేశం చేయాలి. ఈ నిరంకుశదాడిని ఎదుర్కొనేందుకు విద్యార్థిలోకమంతా ఐక్య సంఘటనగా ఏర్పడాలి. ఇది ఒక్కటే నేటి మహా విపరీత పరిస్థితులను ఎదుర్కొనకలదు. గత అనుభవంతో ఐక్యకమిటీలు నిర్మించి పోరాటాలు సాగించాలి. ఇట్టి ఐక్యసంఘటిత నిర్మాణానికి విద్యార్థులు విరివిగా విద్యార్థి ఫెడరేషన్‌లో చేరమని కోరుతున్నాం. ఇతర ప్రజాసామాన్యంతో కలసి యీ క్రిందికార్యక్రమాన్ని సాగించేందుకు విద్యార్థులను ముందుకు రమ్మని కోరుతున్నాం.

ప్రభుత్వ, విద్యాలయాధికారుల నిర్బంధ విధానానికి వ్యతిరేకంగాను, పెట్టుబడిదారీ, జమీందారీ విధానాలకు స్వస్తిచెప్పి, నూతన ప్రజాస్వామ్య నిర్మాణానికి, నైజాంకు గోరీకట్టి విశాలాంధ్ర నిర్మాణానికి, ప్రత్యేకాంధ్ర రాష్ట్ర నిర్మాణానికి, ప్రజాస్వామిక విద్యా విధానానికి, రాజకీయ విద్యార్థి నాయకుల విడుదలకు, వారంట్లు రద్దుకొరకు, విద్యార్థుల హక్కుల రక్షణకు,

ఆంధ్ర విద్యార్థులు ఎడతెరపిలేని పోరాటాలు సాగించమని ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ విజ్ఞప్తి చేస్తోంది.

విద్యార్థి ఫెడరేషన్‌లో సభ్యులుగా చేరండి

Edited by S. V. NARASAIAH - Printed & Published by N. V. Narayana from Navayuga office,
Main Road Kottapet, Guntur, and Printed at